వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 31 మే 2023

## టిడిపికి మూకుమ్మడి రాజీనామాలు



ప్రొద్దుటూరు అర్బన్, మే 30 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు బురకపాలక సంఘంలో కౌన్సిలర్‌గా తెలుగుదేశం పార్టీ తరపున గెలిచిన ఏకైక అభ్యర్థి గాజుల శివజ్యోతి ఆమె భర్త టిఎన్టియుసీ కడప జిల్లా అధ్యక్షుడు చింత కుంట కుతుబుద్దీన్లను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ఆ వార్డులోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మూ కుమ్మడి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ముస్లింలకు బీసీలకు న్యాయం జరగదని తెలుస్తుందన్నారు. కౌన్సిలర్ శివజ్యోతి మాట్లాడుతూ తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సస్పెండ్ చేయడం తగదని టిడిపి కడప జిల్లా పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాసరెడ్డి మైదుకూరు వారికి ఒక రకంగా ప్రొద్దుటూరు వారికి ఒకరకంగా తీర్పు ఇవ్వడం తగదని అన్నారు. కుతుబుద్దీన్ మాట్లాడుతూ టిడిపిని వీడినప్పటికీ ప్రజలకుతమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

# టిడిపి కార్యకర్తలను వేధిస్తే వదిలే ప్రసక్తే లేదు

## తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజం



జమ్మలమడుగు, మే 30, ప్రభాతవార్త:

టీడీపీ నాయకుల్ని, కార్యకర్తల్ని వేధించారు, కొంత మందిని దారుణంగా చంపారు, ఇబ్బంది పెట్టిన వారు కడపలో ఉన్నా కంటోడియా పారిపోయినా వదిలిపెట్టను, పట్టుకొచ్చి లోపలేస్తా అని జమ్మలమడుగు బహిరంగ సభలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. భయం నా బయోడేటాలో లేదని, సహకరిస్తే పాదయాత్ర లేకుంటే దండయాత్రే అని నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు జగన్ అనేక హామీలు ఇచ్చాడు. గండికోట రిజర్వాయర్ బాధితులకు రూ.10లక్షలు పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. తెదేపా ప్రభుత్వం రాగానే పునరావాస కాలనీల్లో ఆర్ అండ్‌ఆర్ ప్యాకేజీ పక్కాగా అమలు చేస్తాం, సీసీ రోడ్లు, గుడి, బడి, తాగునీరు, కుటిర పరిశ్రమలు, పాడి పరిశ్రమలు ఇలా అన్ని వసతులు కల్పిస్తామన్నారు. పులివెందులకు ధీటుగా జమ్మలమడుగు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన సీఎం గుండు సున్నా చేశారన్నారు. పులివెందులలో బస్ స్టాండ్ కట్టలేని వాడు జమ్మలమడుగుని ఏం అభివృద్ధి చేస్తాడని విమర్శించారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే శనగ రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. క్వింటాకు రూ.6500 ఇచ్చి ప్రతి గింజా కొంటామని చెప్పి మోసం చేశారన్నారు. 1500 టిడ్కో ఇళ్లను కడితే మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం జగన్‌దన్నారు. టీడీపీ గెలిచిన వెంటనే టిడ్కో ఇళ్లు పూర్తి లబ్ధిదారులకు ఇస్తామన్నారు. గండికోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసింది టీడీపీ అని కొండాపురం మండలంలోని గండికోట పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు కల్పించింది టీడీపీ అని గుర్తు చేశారు. ఎర్రగుంట్లలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం టీడీపీ హయాంలో రూ.109 కోట్లు మంజూరు చేస్తే ఆ పనులు నిలిపివేసింది వైసీపీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. చేనేతపై జీఎస్‌టీ భారం లేకుండా చేస్తాం, మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును అందజేస్తామన్నారు. గతంలో ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు తీసుకొచ్చి ఉమ్మడి కడప జిల్లాను అభివృద్ధి చేసింది టీడీపీ, పులివెందులకు నీళ్లు ఇచ్చిన దమ్మున్న నాయకుడు మన చంద్రన్న అని కొనియాడారు. కానీ మీరు ఏమి చేశారు పాలిచ్చే ఆవుని కాదని తన్నే దున్నపోతుని తెచ్చారు. 2019 ఎన్నికల్లో ఎన్ని సీట్లు వైసీపీకి ఇచ్చారు, జగన్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ ఏందో తెలుసా? ఉన్న ప్రాజెక్టులు నాశనం చేశాడు. జగన్ నిర్లక్ష్యం వల్ల అన్నమయ్య ప్రాజెక్ట కొట్టుకుపోయి 61 మంది చనిపోయారు. ఇప్పటి వరకు అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను ఆదుకోలేని చెత్త సీఎం జగన్ కాదా అన్నారు. బీసీలను అక్రమ కేసుల్లో పెట్టి వేధిస్తున్నారన్నారు. అన్నా క్యాంటీన్లు పేద ప్రజలకు ఆహారం అందిస్తుంటే వాటిని కూల్చడం ఈ సీఎంకే చెల్లిందని మండిపడ్డారు. బాబాయ్ హత్య కేసులో అరెస్టు కాకుండా కాపాడాలని ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకుంటున్నాడని ఎన్ని కాళ్లు పట్టుకున్నా బాబాయ్ ఆత్మ నిన్ను వెంటాడుతుందని పేర్కొన్నారు. పాపాలు పండాయని పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, రమణారెడ్డి, తెలుగు దేశం కార్యకర్తలు, అశేష జనవాహిని తదితరులు పాల్గొన్నారు.





## జూన్ 20 లోగా వరద బాధిత గ్రామాల్లో ఇళ్లు పూర్తి కావాలి

### 10 రోజులుగా బిల్లులు పెట్టకపోవడంపై హౌసింగ్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం





పులపత్తూరులో ప్రజలతో స్వయంగా మాట్లాడుతున్న కలెక్టర్ గిరీషా పిఎస్, అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ గిరీషా

రాజంపేట అర్బన్, మే 30 ప్రభాతవార్త

వరదబాధిత గ్రామాల్లో జూన్ 20 లోగా పక్కా ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలని కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. గత 10 రోజులుగా ఇళ్ల నిర్మాణానికి సంబంధించి బిల్లులు పెట్టకపోవడంపై కలెక్టర్ హౌసింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. మరలా 10 రోజుల్లో పర్యటిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టర్ పులపత్తూరు గ్రామంలో పర్యటించారు. స్వయంగా రోడ్లను, ఇళ్ల నిర్మాణం జరుగుతున్న పనులను పరిశీలించారు. వారం రోజుల్లోగా 30 ఇళ్లు రూఫ్ లెవల్‌కు రావాలని ఆదేశించారు. మంగళవారం 60 మందికి ఇళ్లపట్టాలు ఇచ్చేయాలని ఆదేశించారు. ఇళ్ల పనులు త్వరగా పూర్తి చేసేందుకు కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. ప్రస్తుతం లబ్దిదారులకు ఇచ్చిన రుణం కన్నా 15 వేలు అధనంగా ఇవ్వాలని ఆదేశించారు. స్మశానం, దేవాలయాల నిర్మాణానికి స్థలం చూపించారా అని నేరుగా ప్రజలను ప్రశ్నించారు. గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. వీధిలైట్లు వారంలోగా అమర్చాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. గుడారాల్లో నివాసం ఉంటున్న వారి పరిస్థితి అర్థం చేసుకొని త్వరగా వారి ఇళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి సమస్యను తక్షణం పరిష్కరించాలని, ఆర్‌డబ్లు ృఎస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఆర్‌డిఓ భాస ్కర్, హౌసింగ్ పిడి శివయ్య, ఆర్‌డబ్లు ఎస్ఎస్ఇ ప్రసన్నకుమార్, తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి, ట్రాన్స్‌కో ఇఇ సుబ్రమన్యంరెడ్డి, ఎఇ ఈశ్వర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలం కనిపిస్తే కన్నేస్తారు



ఓబులవారిపల్లె, మే 30, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ప్రధాన రహదారి మంగంపేట అగ్రహారం కట్ట పుట్టాలమ్మ గుడి ఉత్తర భాగాన రెడ్డి కాలువకు వెళ్లే పిల్ల కాలువలకు కొందరు పట్టాలు ఉన్నాయని ధైర్యంతో దర్జాగా కబ్జా చేసేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. అనంతరాజుపేట రెవెన్యూ పొలం బికమ్మపల్లికి వెళ్లే రహదారి పక్కన కొంత గుంతలతోనూ మరియు వర్షం వస్తే చెరువు నుంచి వచ్చే నీటి కాలువలు దర్శనమిస్తూ ఉంటాయి. అయితే హైవే పక్కన విలువైన భూములు ఉండడంతో కొంత వరకు పట్టాలున్న మరికొంత ప్రభుత్వ గయాలు ఏ డబ్ల్యూ ప్రభుత్వ భూములు ఉన్న వాటిని కబ్జా చేసేందుకు సర్వశక్తులా ఒడ్డుతున్నారని విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో కొంత కాలువలు ఉండగా వాటిని పెద్ద యంత్రాలతో లోతుగా కాలువలు తీసి వర్షపు నీరు చెరువులు, కుంటలు నీరు సజావుగా వెళ్లేందుకు ఆ కాలువలను పూడ్చేందుకు పెద్ద పెద్ద తూములు సిమెంటుతో కూడిన సామగ్రిని అక్కడ ఉంచి కాలువలలో నీరు పోయేందుకు అమర్చి ఆ తరువాత కాంక్రీట్ వేసి వాటిపైన చదును చేసేందుకు మట్టిని ఇసుకను వాడి అక్కడ ఏవైనా హోటళ్లలో లేదా నిర్మించుకునేందుకు కొందరు కబ్జాదారులు అధికారులు అండగాకబ్జాలు దండిగానే అనే పదాలకు నిలువెత్తు నిదర్శనంగా తయారయ్యారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పౌరహక్కు సంఘ నాయకులు, సీపీఎం, సీపీఐ నాయకులు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అభివృద్ధి పనులను జూన్ 10నాటికి పూర్తి చేయాలి



పులివెందుల, మే 30, ప్రభాతవార్త :

పులివెందుల మోడల్‌టౌన్ అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న నిర్మాణ పనులను జూన్ 10వతేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు విజయరామరాజు అన్నారు. పులివెందులలో మంగళవారం ఆయన పర్యటించారు. ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో కలెక్టరు విజయరామరాజు, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డిలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ నగరవనంలో ఫ్రాంఛైస్ ఆధ్వర్యంలో షాపులు పెట్టుకునేందుకు అనుమతులు ఇవ్వాలని తెలిపారు. అలాగే నగరవనం, గరండాలలో టికెటింగ్ సిస్టంపై ఒక విధానాన్ని తీసుకురావాలన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో హాకీ అకాడమీకి సంబంధించి బాలుర, బాలికలకు బ్లాక్‌లు వేర్వేరుగా దూరంగా ఉండేలా మార్పు చేయాలని తెలిపారు. ఇంటర్నల్ రోడ్లు, రైన్ షఫ్టింగ్ పనులు కొనసాగించాలన్నారు. స్లాటర్ హౌస్ పనుల పురోగతిపై కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేశారు. సిటిజన్ సర్వీస్ సెంటర్‌లో ఏయే విభాగాలను ఏర్పాటు చేసుకోవాలో అధికారులు సమిష్టిగా చర్చించి న్ణియం తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీకి రెవెన్యూ రీసోర్సు పెంచుకునేలా అధికారుల ప్రణాళిక ఉండాలని కలెక్టరు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో సందీప్, ఆర్డీవో వెంకటేశులు, కమిషనరు నరసింహారెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య



మృతదేహంను పరిశీలిస్తున్న డిఎస్పీ, సిఐలు, ఆత్మహత్యకు పాల్పడిన అనుషా (ఫైల్‌ఫోటో)

మదనపల్లెక్రైం, మే 30 ప్రభాతవార్త :

వరకట్న వేధింపులతో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం జరిగింది. తాలుకా పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. రామసముద్రం మండలం పెద్దకురవపల్లి పంచాయితీ తప్పసానిపల్లికి చెందిన చిన్నస్వామి, అమ్ములు దంపతుల కుమార్తె ఎ.అనూషా (22)ను కర్ణాటక రాష్ట్రం రాయల్పాడు మండలం సోనకల్లుకు చెందిన క్రిష్ణమూర్తి, రెడ్డెమ్మ దంపతుల కుమారుడు అశోక్‌కు ఇచ్చి 3 సంవత్సరాల క్రితం వివాహం చేశారు. వివాహ సమయంలో కట్నంగా రూ.2లక్షల నగదు, 150 గ్రాముల బంగారంను కానుకగా ఇచ్చారు. వివాహం తరువాత అనూషా, అశోక్‌లు మదనపల్లె రూరల్ మండలం పోన్నేటీపాళ్యేం పంచాయితీ ఎగువకురవంకలో నివాసం వున్నారు. ఇచ్చిన కట్నంతో సంతృప్తి చెందని అశోక్ అదనపుకట్నం కోసం భార్య అనూషాను తరచూ వేధించేవాడు. ఏడాది క్రితం కారు కొనటానికి కూడా డబ్బులు కావాలని డిమాండ్ చేయటంతో అనూషా పుట్టింటి నుంచి రూ.2 లక్షలు తెచ్చినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. తిరిగి అదనపు కట్నం కోసం వేధింపులు ఎక్కువ కావటంతో భరించలేని అనూషా సోమవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. రాత్రి 12 గంటల ప్రాంతంలో అనూషా ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు, అనూషా తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. దీంతో తాలుకా సిఐ సత్యనారాయణ, సిబ్బందితో సంఘటన స్థలంకు చేరుకుని పరిశీలించారు. మృతదేహంను శవపరీక్షల నిమిత్తం జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతురాలి తల్లి అమ్ములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. వివాహం జరిగి మూడు సంవత్సరాలు మాత్రమే అయివుండటంతో ఈ కేసును డిఎస్పీ స్వయంగా దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. అనంతరం ఆస్పత్రిలో వున్న అనూషా మృతదేహంను పరిశీలించారు.

## అన్నదాత వెన్నువిరిచిన ఈదురు గాలులు



దిగువ గుండ్లవాళ్లపల్లెలో నేలకూలిన మామిడి తోటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట, మే 30 ప్రభాతవార్త

పెనుగాలులు, అన్నదాతల వెన్ను విరిచాయి. భారీ వర్షం, ఈదురు గాలులతో ప్రకృతి కన్నెర్ర చేయడంతో మంగళవారం సాయంత్రం రాజంపేట, సుండుపల్లె మండలాల్లో అరటి మామిడిపంటలు ధ్వంసమయ్యాయి. సుండువారిపల్లె, మేకవారిపల్లె, కొల్లావారిపల్లె, పుల్లంపేట మండలంలోని దేవసముద్రం పరిసర గ్రామాల్లో 100 ఎకరాలు అరటి పంటలు ధ్వంసం అయ్యాయి. చెట్లను నరికివేసినట్లుగా ఈదురు గాలులు విధ్వంసం సృష్టించాయి. సుండుపల్లె మండలంలో మామిడి పంటకు తీరని నష్టం వాటిల్లింది. పలుచోట్ల అప్పటికే మామిడి కాయలు నేల రాలాయి. మామిడి చెట్లు విరిగిపడ్డాయి. దెబ్బతిన్న మామిడి తోటలను ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పరిశీలించారు. పంటనష్టం గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు.

## పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

- తీవ్రమైన నేరాలలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలి
- నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్




కడప క్రైం, మే 30, ప్రభాతవార్త:

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అన్బురాజన్ మాట్లాడుతూ అతి తీవ్రమైన నేరాలలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే ప్రాంతాల్లో వానదారులను అప్రమత్తం చేస్తూ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలపై నేరాలు, రాబరీ, డకాయిట్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. పోక్సో, మహిళలపై జరిగిన నేరాలపై నిర్ణీత సమయంలో ఛార్జిషీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు చేపట్టడంతో పాటు నిఘా పెంచాలన్నారు. మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. దేశీ అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణాపై దాడులను ముమ్మరం చేయాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ తుషార్ డూడి, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ శ్రీనివాస్, జిల్లా పోలీసు కార్యాలయం ఏవో జ్యోతి, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.




## చుక్కల భూముల విముక్తితో రైతులకు ఆనందం



దువ్వూరు, మే 30, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఏ సీఎం చేసిన విధంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చుక్కల భూమికి విము క్తి కల్పించారని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం దువ్వూరులో జరిగిన ఓ కార్యక్రమంలో చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం అనే కార్యక్రమంలో ప్రసంగించారు. దువ్వూరు మండలంలోని 618 మంది రైతులకు 1350 ఎకరాలు 22-ఎ నిషేధ భూముల జాబితా నుంచి తొలగించి ఆ రైతులకు పూర్తి హక్కు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎ న్నో ఏళ్లుగా భూములున్నప్పటికీ ప్రభుత్వ పథకాలకు కానీ, క్రయ విక్రయాలకు నోచుకోకుండా వేలాది మంది రైతులు ఇబ్బందులు పడేవారని రైతులకు స మస్యగా ఉన్న చుక్కల భూమిని సీఎం జగన్ నిషేధిత జాబితా నుంచి తొలగిం చడం వల్ల రైతులకు ఓ వరమన్నారు. 14 సంవత్సరాలు సీఎంగా ఉన్న చంద్రబాబు రైతులకు మంచి చేయలేదన్నారు. చుక్కల భూమి విముక్తితో రైతులకు పంట రుణాలు, నష్టపరిహారం అందుతాయన్నారు. రైతులకు అవసరమైన అన్ని సేవలు రైతు భరోసా కేంద్రాల్లో లభిస్తాయన్నారు. గతంలో కేసీ కాలువకు నీరు రావాలంటే ఉద్యమాలు, దర్నాలు చేసే దుస్థితి ఉండేది. 2019న సీఎం జగన్ వచ్చినప్పటి నుంచి కేసీ ఆయకట్టు నీరు అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ చుక్కల భూమి విముక్తితో రాష్ట్రంలో లక్షలాది మంది రైతులకు మేలు జరుగుతోందన్నారు. రైతులు తమ భూములను అమ్ముకోవచ్చని తెలిపారు. రైతు బరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయశాఖ తరుపున నాణ్యమైన ఎరువులు, విత్తనాలు ఉన్నాయని ఆర్‌బీ కేలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ట్రాక్టర్లు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమాకుమారి, ఆర్ఐ జాన్సన్, ఎంపీపీ జయ చంద్రారెడ్డి, జడ్పీటీసీ కృష్ణయ్య, సర్పంచ్ చెంద్రాయుడు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలు బలోపేతం కావాలి : మెప్మా పీ.డి.



కడప క్రైం, మే 30, ప్రభాతవార్త:

మెప్మా ఆర్పీల నైపుణ్య సామర్థ్యాల పెంపుతోనే స్వయం సహాయక సంఘాలు బలోపేతం కాగలవని.. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేష్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణ పేదరిక నిర్మూల సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మంగళవారం కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్లం లెవెల్ సమైక్యల రీసోర్స్ పర్సన్స్‌కు స్థానిక స్మిత్ రోడ్డు లోని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థ నందు జిల్లా స్థాయి రెసిడెన్షియల్ శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మెప్మా పీడి వై. సురేష్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్, అన్నమయ్య జిల్లాలలోని మున్సిపాలిటీల పరిధిలో పనిచేస్తున్న స్లం సమాఖ్య, పట్టణ సమాఖ్య ఆర్పీలు శిక్షణా కార్యక్రమాల ద్వారా నైపుణ్యాలు, సామర్థ్యాలను పెంచుకుని సంఘాలను బలోపేతం చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను, మెప్మా చేపడుతున్న కార్యక్రమాలను పేదలైన సంఘ సభ్యలకు అందించి నైపుణ్యాలతో కూడిన సుస్థిర జీవనోపాధులను ఏర్పాటు చేయాలని, తద్వారా పేదల జీవన ప్రమాణాలలో మార్పు తీసుకురావాలని తెలియజేశారు. అనంతరం శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్న 645 మంది ఆర్పీలకు కంప్లీషన్ సర్టిఫికెట్లు, శిక్షణకు సంబందించిన మెటిరియల్ ను మెప్మా పిడి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలన్ని యం.డి. మెప్మా మార్గదర్శకత్వంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో వైయస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లోని 649 మంది పట్టణ స్లం సమాఖ్యల ఆర్పీలకు 13 బ్యాచ్ లలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి బ్యాచ్ కు 50 మంది చొప్పున ప్రతి రోజూ 2 బ్యాచ్ లకు ఈనెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో.. మెప్మా జిల్లా అధికారులు నాగరాజు, గోపీనాథ్, సియంయం అబ్బాస్ అలీ ఖాన్ జిల్లా రీసోర్సు పర్సన్స్ జోసెఫ్, చంద్రశేఖర్, శోభ బాయి మరియు పులివెందుల, రాయచోటికి చెందిన ఆర్పీలు పాల్గొనడం జరిగింది.

## క్రికెట్ స్టేడియం పనులను ముమ్మరం చేయండి

– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

IVలో

## ఎర్రగుంట్ల పోలీసుల సేవలను అభినందించిన ఎస్‌పి

ఎర్రగుంట్ల మే 30, ప్రభాతవార్త



ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కలమల్ల శ్రీనివాస్ రెడ్డి, కె.ఆంజనేయులు, ఆర్.వి. ఆంజనేయులు సేవలను గుర్తిస్తూ కడప జిల్లా ఎస్పీ అన్బురాజన్ మంగళవారం కడప ఎస్పీ ఆఫీసు నందు ఉత్తమ సేవా పత్రంతో అభినందించారు.

## పోలీసు సిబ్బంది కృషిని అభినందించిన ఎస్పీ

కడప క్రైం, మే 30, ప్రభాతవార్త:



జిల్లాలో ఇటీవల కాలంలో పలు కేసుల్లో ముద్దాయిలకు శిక్ష విధించిన కేసుల్లో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. నగరంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లాలోని 13 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేసుల ట్రయల్ సమయంలో సాక్షుల విచారణ, కేసు రికార్డులు కోర్టు వ్యవహారాలలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారన్నారు. ముమ్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించి నేరస్థులకు శిక్ష పడేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

## వాలంటీర్ల సేవలు అభినందనీయం

దువ్వూరు, మే 30, ప్రభాతవార్త:



ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందజేయడంలో వాలంటీర్ల సేవలు అభినందనీయమని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఏపీ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం దువ్వూరులోని కల్యాణ మండపంలో వాలంటీర్లకు వందనం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని 265 మంది వాలంటీర్లు హాజయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పథకాలను ప్రజల ఇంటి వద్దకే చేర్చడం చేస్తున్నారని ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకొని వారికి సేవలు అందించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా వాలంటీర్లు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వాలంటీర్లను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రా రెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య పాల్గొన్నారు.

## అనాథ వృద్ధులకు భోజనం, స్వీట్లు, తినుబండారాలు వితరణ

**యాదవ సంఘం మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు సేవలు అభినందనీయం**

**- వైసీపీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ రాజు**



అనాథ వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న శ్రీనివాసులు యాదవ్ కుటుంబ సభ్యులు, మాట్లాడుతున్న మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్.

బద్వేలు అర్బన్, మే 30 ప్రభాతవార్త :

నిరుపేద ప్రజలకు చేయూతనివ్వడంలో యాదవ సంఘం మాజీ అధ్యక్షులు రామనబోయిన శ్రీనివాసులు యాదవ్ సేవలు అభినందనీయమని 34వ వార్డు వైసీపీ ఇన్‌ఛార్జ్, బీసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పూనిపర్తి అనిల్ కుమార్ రాజు, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, డీలర్స్ అసోషియేషన్ అధ్యక్షులు బి.నారాయణ, గోగుల ప్రసాద్ యాదవ్ అన్నారు. మంగళవారం రామనబోయిన శ్రీనివాసులు యాదవ్, సతీమణి గంగమ్మల 33వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా తెలుగు గంగ కాలనీలోని ఆనంద నిలయం అనాథాశ్రమంలో ఉండే అనాథ వృద్ధులకు రుచికరమైన భోజనం పలువురు వైసీపీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, వైసీపీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ రాజు మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలో నిరుపేద యాదవుల కుటుంబాలలో ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా వారి సమస్యలను తెలుసుకొని పలువురు యాదవ సంఘం సభ్యుల సహకారంతో అనేక యాదవుల కుటుంబాలకు చేయూతనివ్వడంతో పాటు కరోనా కష్టకాలంలో కూడా నిరుపేద ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందజేయడంలో 33వ వార్డు ప్రజలకు ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరువయ్యేలా కృషి చేస్తూ, అలాగే వారి వివాహ దినోత్సవం పురస్కరించుకొని అనాథ వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వృద్ధులకు కేక్ తినిపించి వారికి అన్నదాన కార్యక్రమం, తినుబండారాలు వితరణ చేయడం సంతోషకరం అన్నారు. రామనబోయిన శ్రీనివాసులు యాదవ్ ఇటువంటి వివాహ దినోత్సవాలు మరెన్నో సంతోషంగా జరుపుకొని స్వామివారి అనుగ్రహంతో సుఖ సంతోషాలతో ఉండాలని పలువురు వారికి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూల రమేష్, రామనబోయిన వరున్, లేఖ్య, ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పనులు పూర్తి చేయాలి

**జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి**

మదనపల్లె, మే 30 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలో చిప్పిలి వద్ద అర్థాంతరంగా ఆగిన సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయా లని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి డిమాండ్ చేశారు. మంగళవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఆయన చిప్పిలి సమ్మర్‌స్టోరేజ్ ఆగిన నిర్మాణ పనులను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు దాహర్తి తీర్చేం దుకు గత ప్రభుత్వాలు చేపట్టిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పనులు అసం పూర్తిగా ఉండడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. శుద్ధిచేసిన నీటి ప్లాం టు కూడా నిరుపయోగంగా ఉండడం పట్ల లక్షలాది రుపాయలు దుర్వినియోగం అయ్యాయన్నారు. కార్యక్రమంలో నాయకులు జంగాల శివరామ్, అడప సురేంద్ర, జనార్ధన్, జగదీష్, శంకర్, చిరంజీవి పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ ఆర్‌ఎంఓగా డాక్టర్ ప్రసాద్‌రాజు

మదనపల్లెక్రైం, మే 30 ప్రభాతవార్త :



మదనపల్లె జిల్లా ఆస్పత్రి ఇన్‌చార్జ్ ఆర్‌ఎంఒగా డాక్టర్ పి.ప్రసాద్‌రాజు మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ ఆర్‌ఎంఒగా పనిచేస్తున్న డాక్టర్ దివాకర్ అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. జిల్లా ఆస్పత్రిలో సీనియర్ సివిల్ సర్జన్ ప్రసాద్‌రాజును ఇన్‌చార్జ్ ఆర్‌ఎంఒగా నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ప్రసాద్‌రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఏపీ గిరిజన సమాఖ్య మహాసభల కరపత్రాలు విడుదల

పీలేరు, మే 30 ప్రభాతవార్తః



జూన్ 27-30వరకు మూడు రోజులు పాటు జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో జరిగే ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి సాంబశివకోరారు. మంగళవారం కలకడ బస్టాండు వద్ద మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జలాలుద్దీన్, మగుల్‌బాషా మహమ్మద్‌అలీ, అసెంశా వెంకటేష్, మురళి పాల్గొన్నారు.

## టిడిపి మేనిఫెస్టుతో వైకాపాలో వణుకు

**పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్**

మదనపల్లె, మే 30 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రవేశపెట్టిన మ్యాన్‌పెస్టుతో వైకాపా నాయకుల్లో వణుకు పట్టుకొందని రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె. వెంకటేష్ తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా మహిళలు, నిరుద్యోగులు, రైతుల సంక్షేమం కోసం టిడిపి మ్యాన్‌పెస్టును విడుదల చేసిందన్నారు. నిరుద్యోగ భృతి, మహిళలకు చేయూత, ఉచిత ఆర్టీసి ప్రయాణం, ఉచిత సిలిండర్లు, రుణమాఫీలు లాంటి పథకాలను మ్యాన్‌పెస్టులో పెట్టడం అభినందనీయమన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపడుతా రన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు.

## వెలుగుస్కూల్‌లో ప్రపంచ మల్టిపుల్ స్క్లెరోసిస్‌డే

మదనపల్లె, మే 30 ప్రభాతవార్త



పట్టణ సమీపంలోని అమ్మ చెరువు మిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో మంగళవారం ప్రపంచ మల్టిపుల్ స్క్లెరోసిస్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లీనాకుమారి మాట్లాడుతూ మే 30న ప్రపంచ మల్టిపుల్ స్క్లెరోసిస్‌డేను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ మల్టిపుల్ స్క్లెరోసిస్ అనేది మెదడు, వెన్నుముక, కళ్ళు నరాల దెబ్బతీసే ఓ దీర్ఘకాలిక వ్యాధి అన్నారు. దీని ప్రారంభ లక్షణాలు, బలహీనత, తిమ్మిరి, దిష్టి, మసక భారడం వంటివి ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవన శైలిని అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, సోషల్ వర్కర్ గీత, వృద్ధులు, పిల్లలు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమంపై శిక్షణ

కురబలకోట, మే 30 ప్రభాతవార్త :



కురబలకోట మండలం పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో మంగళవారం ఎంపిడిఓ సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి తహశీల్దార్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ స్పందన అర్జీలను ఏ విధంగా క్షేత్రస్థాయి విచారణ జరపాలని, ఏ విధంగా అర్జీదారులు సంతృప్తి స్థాయి పెంచాలన్నది వివరించారు. పలు సంక్షేమ పథకాల పై పూర్తి అవగాహన తీసుకొచ్చారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులతో పాటు పంచాయితీ కార్యదర్శులు, విఆర్‌ఓలు, హాజరయ్యారు.

## గడప గడపకు మన ప్రభుత్వం..

జమ్మలమడుగు, మే 30, ప్రభాతవార్త:



మండలంలోని బొమ్మేపల్లి గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వంలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా తెలపాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ఏ మేరకు లబ్ధి చేకూరిందన్న విషయాలను కూడా అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి మలికిరెడ్డి హనుమంతరెడ్డి, సర్పంచ్ రామనాథ్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, పలువురు అధికారులు, స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## జనసంద్రంగా మారిన జమ్మలమడుగు

**- లోకేష్.. భూపేష్ జోడీ అదిరింది..**

జమ్మలమడుగు, మే 30, ప్రభాతవార్త:



జమ్మలమడుగులో మంగళవారం తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బహిరంగ సభకు జనం నీరాజనాలు పలికారు. లోకేష్‌ను చూసేందుకు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి ఆయన ప్రసంగాన్ని తిలకించారు. మహిళలు, వృద్ధులు, రైతులు, ప్రజలు రోడ్లపైకే కాకుండా మిద్దెలపైకి ఎక్కి చూసేందుకు ఎగబడ్డారు. జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, నారా లోకేష్‌ల జోడీ అదిరింది కదూ.. అని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. లోకేష్‌ను కలిసేందుకు వచ్చిన వారితో ఆయన సెల్ఫీలు దిగడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## స్విమ్స్‌చే వైద్యశిబిరం

రామసముద్రం, మే 30 ప్రభాతవార్త :



తిరుపతి శ్రీ వేంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో మూడవాడిలో మంగళ వారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సింగల్ విండో ఛైర్మెన్ కేశవరెడ్డి, నాగరాజుస్వామి వారి కుటుంబసభ్యుల సహాయ సహకారాలతో నిర్వహించారు. సర్పంచ్ రత్నమ్మ, ఎంపిపి కుసుమ కుమారి, జడ్పిటిసి రామ చంద్రారెడ్డి, మెడికల్ అధికారి డాక్టర్ లీలాలు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. మహిళల్లో క్యాన్సర్ వ్యాధిని మొదట దశలో గుర్తించడంతో నివారణ సాధ్యమని, ఈ ఆసుపత్రిలో అన్ని రకాల క్యాన్సర్లకు మెడికల్, సర్జికల్, రేడి యేషన్, అంకాలజీ వంటి వైద్య సౌకర్యాలు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శైలజరెడ్డి, వైస్‌సర్పంచ్ రాధాక్రిష్ణ, మండల కన్వీనర్ భాస్కర్ గౌడు, కన్వీనర్ నందకిశోర్, స్విమ్స్ వైద్యులు అలేఖ్య, హర్షప్రియ, హర్షిత, హరి, జయరత్న, చైతన్యభాను, వి.రాజశేఖర్, నర్సింగ్‌సిబ్బంది, పిఆర్‌ఓ కార్యాలయ సిబ్బంది, ఎంఎస్‌డబ్ల్యు సిబ్బంది పాల్గొన్నారు.

## కడప 38వ డివిజన్ టీడీపీ కమిటీ నియామకం

కడప వైద్యవిభాగం, మే 30, ప్రభాతవార్త:



కడప నగరంలో తెదేపా 38వ డివిజన్ కమిటీని టీడీపీ ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్‌బాబు నియమించారు. డివిజన్ అధ్యక్షులుగా షేక్ ఆదిల్ హుసేన్, ఉపాధ్యక్షులుగా షేక్ గౌస్ మోదీన్, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఇజాస్ అహ్మద్ బాషా, కార్యనిర్వాహక కార్యదర్శులు షేక్ షరీఫ్, కార్యదర్శులు ఎస్.జిలాన్, షేక్ అఫ్జల్, మల్లీ, షాబూ, షేక్ జాకీర్, ఖలీల్‌ను నియమించినట్లు అమీర్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో కడప సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, నగర యువజన అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, రాష్ట్ర బీసీ నాయకులు కోదండ రాం, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, డివిజన్ ఇన్‌ఛార్జి బండి జయశేఖర్, కొండ్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, పి.శ్రీనివాసులు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోయిలకుంట్ల శ్రీనివాసులు, 39వ డివిజన్ గౌస్‌పీర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబరోసా కేంద్రంలో మొక్కజొన్నలు పంపిణీ

రామసముద్రం, మే 30 ప్రభాతవార్త:

మండలంలోని మూగవాడి పంచాయితీలో మంగళవారం మొక్కజొన్న విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సింగిల్‌విండో అధ్యక్షులుకేశవరెడ్డి, సర్పంచ్‌రత్నమ్మ, ఎంపిటిసి శైలజరెడ్డి, సర్పంచ్ రాధారెడ్డి, నందరెడ్డిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించి రైతులకు పంపిణీ చేశారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

తంబళ్లపల్లె, మే 30, ప్రభాతవార్త:



తెదేపా జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు రాజమండ్రి మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోలో మహిళలకు మహాశక్తి పేరుతో మహిళలకు వరాల జల్లు కురిపించడం పై తంబళ్లపల్లె మండల కేంద్రంలో పార్టీ నాయకులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మంగళవారం సాయంత్రం మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మహిళా నాయకురాలు సిద్దమల ఆధ్వర్యంలో క్రాస్ రోడ్డులో ఎన్టీఆర్ సర్కిల్‌లో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లతో పాటు రూ.15వేలు నగదు, ఇంకా పలు రాయితీలపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం

వాల్మీకిపురం, మే 30ప్రభాతవార్తః



జగనన్నకు చెబుదాం 1902 కార్యక్రమం ద్వారా ఫిర్యాదు చేసే వ్యక్తికి సమస్య పరిష్కారం నిమిత్తం మన భాధ్యతను రాతపూర్వకంగా తెలియ జేయాల్సి ఉంటుందని స్తానిక ఎంపీడీఓ షబ్బీర్‌అహ్మద్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో మండలంలోని మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమం రోజు సచివాలయంలో మూడు గంటల నుంచి 5గంటల వరకు వచ్చు ఫిర్యా దులను జాగ్రత్తగా పరిష్కరించాలన్నారు. ప్రతి బాధ్యత గల అధికారి క్రమశిక్షణతో సమస్యలకు పరిష్కారం చూపాల్సి ఉంటుందని ఎందుకు తిరస్కరించామో కూడా ఫిర్యాదు దారుడికి తెలియజేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారికి ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు ఫిరోజ్‌ఖాన్, హౌసింగ్ ఏఈ సుబ్బారెడ్డి, ఆర్‌డబ్ల్యూయస్ ఏఈ మిథున్ చక్రవర్తి, ట్రాన్సుకో ఏఈ జాకీర్‌హుస్సేన్, పీఆర్‌ఏఈ కమలాకర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పట్టాభిరాముని వార్షిక బ్రహ్మోత్సవాలకు డీజేలు రద్దు

వాల్మీకిపురం, మే 30 ప్రభాతవార్తః



తితిదే ఆధ్వర్యంలో స్తానిక పట్టాభిరాముని వార్షిక బ్రహ్మోత్సవాలకు 9 రోజు లు పాటు నిర్వహించే వాహన సేవలో ఇకపై డీజేలు పెడితే పోలీసులు కేసులు నమోదు చేస్తారని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళ వారం స్థానిక పట్టాభిరామాలయంలో తితిదే, ఎమ్మెల్యే, స్థానికులతో సంయుక్తంగా ఆలయ సేవలు నిర్వహణపై చర్చ నిర్వహించారు. ఈచర్చ కార్యక్రమంలో డీజేలను రద్దు చేయాలని దీనివలన భక్తి భావం పూర్తిగా దెబ్బతింటుందని ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించడంతో స్పందించిన ఎమ్మెల్యే వాహన సేవల్లో ఆధ్యాత్మిక భావన సాంస్కృతిక కార్యక్రమాలు తప్పితే ఎటువంటి డీజేలు సినిమా పాటలు పెద్దరాదని పూర్తిగా నిలిపివేస్తున్నామని ఇలా కాదని ఉభయదారుల ఎవ్వరు డీజేలు పెట్టవద్దని స్పష్టం చేశారు. తితిదే డిప్యూటీ ఈఓ మాట్లాడుతూ రాబోవు ఏడాదిలో వాహన సేవలు పూర్తిస్థాయిలో ఉభయదారుల ఆధ్వర్యంలోనే నిర్వహిస్తామని ఇందుకు అయ్యేఖర్చులు ఉభయదారులే భరించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో తితిదే అధికారులు, గ్రామపెద్దలు చింతల ఆనందరెడ్డి, ఉప సర్పంచి కేశవరెడ్డి, కష్ణమూర్తి, నీళ్ల బాస్కర్, శంకర, తబ్బుల సతీష్, ఉభయదారులు పాల్గొన్నారు.

## నైతికత, మానవ విలువలపై విద్యార్థులకు పరీక్షలు

వాల్మీకిపురం,మే 30 ప్రభాతవార్తః

స్థానిక ప్రభుత్వ పీవీసీ జూనియర్ కళాశాల ఆవరణంలో జూన్ రెండవ తేదీ ఉదయం 10 గంటలకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి నైతికత, మానవ విలువలు పై విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి తెలిపారు. జూన్ మూడవ తేద ఉదయం 10 గంటలరే పర్యావరణ విద్యపై కూడా పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. ఈపరీక్షలు మొదటి సంవత్సరం విద్యార్థులు తప్పనిసరిగా రాయాలన్నారు. ఈపరీక్షలు రాయని విద్యార్థులు విత్‌హెల్డ్‌తోల పెట్టబడుతుందని తెలిపారు. ఎవరైనా మొదటి సంవత్సరం విద్యార్థులు ఏప్రిల్ లో ఈపరీక్షలు హాజరుకానివారు ఇప్పుడు జరిగే పరీక్షలకు హాజరు ఇప్పుడు రాయవచ్చునన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు లేక పూర్వ విద్యార్తులు ఈపరీక్షలకు హాజరు కావాలనుకుంటే వారి ఇంటిర్ మొదటి సంవత్సరం హాల్ టిక్కెట్‌తో పాటు ప్రాజెక్టు కూడా తీసుకొచ్చి పరీక్షలు రాయవచ్చునని సూచించారు.

## జగన్ నాలుగేళ్ల పాలనలో అప్పులు ఫుల్.. అభివృద్ధి నిల్

వేంపల్లె, మే 30, ప్రభాతవార్తః



జగన్ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో అప్పులు ఫుల్.. అభివృద్ధి నిల్ అన్నట్లు ఉందని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నాలుగేళ్లు అయిన సందర్భంగా రాష్ట్రం అప్పుల కుప్ప అయిందన్నారు. 16మంది ముఖ్యమంత్రు హయాంలో చేసిన అప్పులన్నీ ఒక ఎత్తు అయితే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అప్పులు ఒక ఎత్తు అన్నారు. జగన్ నాలుగేళ్ల పాలన ఒక పీడ కల, ప్రజా కంఠక పాలన, రాక్షసపాలన అని తులసిరెడ్డి విరుచుకుపడ్డారు.

## ఉలపాడు సచివాలయంలో జూనియర్ సివిల్‌జడ్జి

రామసముద్రం, మే 30 ప్రభాతవార్త:



రామసముద్రం ఊలపాడు పంచాయితీలోని సచివాలయాన్ని మంగళవారం జూనియర్ సివిల్‌జడ్జి అనీల్‌కుమార్‌నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రెడ్డమ్మ, సచివాలయ సిబ్బంది కలసి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించారు. అనంతరం ఆయన సచివాలయాన్ని సందర్శించి అందరిని ఆప్యాయంగా పలకరించారు. ఆయనను పూలమాలతో శాలువకప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రవి, ఇతర విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం

పీలేరు,మే 30 ప్రభాతవార్తః



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణం లోని బండ్లవంక నాలుగో వార్డులో మహిళ లు తెదేపా జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మహానాడు వేదికగా తెదేపా అధినేత చంద్రబాబు ఎన్నికల శంఖారావంతో భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో 2024 ఎన్నికల తొలిమేనిఫెస్టోలో మహిళలు, యువత, బీసీలకు, పేద మధ్య తరగతి కుటుంబాలకు పెద్ద పీట వేస్తూ హామీలనుప్రకటించిన చంద్రబాబు. మహాశక్తి , ఇంటింటికినీరు, పూర్ టు రిచ్, బీసీలకు రక్షణ చట్టం, అన్నదాత, యువగళం పేరుతో మేనిఫెస్టో మధ్య దిగువతరగతి ప్రజలే టార్గెట్‌గా మేనిఫెస్టో ప్రకటన తెదేపా శ్రేణుల్లో ఫుల్ జోష్ నింపిన మేనిఫెస్టోలోని హామీలతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సంపద సష్టిస్తూ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతూ ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని ఖచ్చితంగా అమలుచేసే సమర్థత పరిపాలన అనుభవం ఒక్క చంద్రబాబునాయుడుతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో బీసీ రాష్ట్ర కార్యదర్శి పురం రామమూర్తి, మహిళా మండల అధ్యక్షురాలు పురం రెడ్డెమ్మ, మండల మాజీ అధ్య క్షులు ఎన్. అమరనాథరెడ్డి, శేఖర, స్వర్ణతేజ, చందన, ప్యారీజాన్, రెడ్డిరాణి సుబ్బు, తదితరులు పాల్గొన్నారు

## టిడిపి మైనార్టీ నాయకుడు గుండెపోటుతోమృతి

పెద్దమండ్యం మే 30 ప్రభాతవార్త



అన్నమయ్యజిల్లా పెద్దమండ్యం మండలంమైనార్టీ నాయకులు సయ్యద్ బాషా(65) మంగళవారం తెల్ల వారు జామున గుండెపోటుతో మృతిచెందారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు, రాష్ట్ర తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి పర్విన్‌తాజ్, గుత్తికొండ త్యాగరాజు, మండలమాజి టిడిపి అద్యక్షుడు నానబాల ప్రసాద్, చంద్రమోహన్‌రెడ్డి రామాంజనేయులునాయుడు, డిశ్రీనివాసులు, నూర్‌అహమ్మద్, తదితరులు నివాళులు అర్పించారు. టిడిపిపార్టీ బలోపేతానికి 1989నుండి పార్టీలో ఉంటూ కష్టపడి అబివృద్ధి పథంలో నడిపించారు. అలాంటినాయకుడి మృతి పార్టీకి తీరనిలోటని కొనియాడారు. దీంతో కలిచెర్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రోడ్డుకు ఇరువైపులా వున్న వ్యాపారులతో తహసిల్దార్ సమావేశం

ఒంటిమిట్ట, మే30,

ప్రభాతవార్త:



ఒంటిమిట్ట బస్టాండ్‌కు ఇరువై పులావున్న వ్యాపారులు, చెరువు పరంబోకులో నివాసం వున్న వారితో మంగళవారం తహసిల్దార్ శ్రీనివా సులు రెడ్డి సమావేశమయ్యారు. ఈసందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసులరెడ్డి మా ట్లాడుతూ ఒంటిమిట్ట కోదండరామాలయ అభివృద్ధిలో బాగంగా రోడ్డుకు ఇరు వైపులా వున్న వ్యాపారులు, ట్యాంక్ పరంబోకులో నివాసం వున్న వారితో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశమైనట్లు తెలిపారు. పై అధికారుల ఆదేశాల మేరకు సమా వేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయం దినాదినాభివృద్ధి చెందుతున్నదని, ఆలయానికి ఎంతోమంది పర్యటకులు రావాలనే మంచి సంకల్పంతో, ప్రతి సంవత్సరం ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నయని, ఆబివృద్ధి పనులకు గాను రోడ్డుకు ఇరువైపులా వున్నవాటిని తోలగించి ఆబివృద్ధి చేయాలన్నాదే ఉద్దేశ్యమన్నారు. రోడ్డుకు ఇరువైపులా వున్న వ్యాపారులకు వేరేచోటకు తరలించి, వారిని సంప్రదించిన తరువాతే ఎమైనా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి కుమార రంగయ్య, పంచాయితీ కార్యదర్శి రమణారెడ్డి వ్యాపారులు పాల్గోన్నారు.

## ఒంటరితనం భరించలేక వృద్ధుడు ఆత్మహత్య

మదనపల్లెక్రైం, మే 30 ప్రభాతవార్త :



ఒంటరితనం భరించలేక ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. తంబళ్లపల్లి మండలం కన్నెమడుగుకు చెందిన బాబన్న (61) భార్య రెడ్డిమల్లమ్మ అనారోగ్యంతో మూడు సంవత్సరాల క్రితం మృతి చెందింది. అప్పటి నుంచి కుమారుడితో కలిసి జీవనం సాగిస్తున్నాడు. అయినా భార్య లేని ఒంటరి జీవితం వద్దు అనుకున్న అతను సోమవారం రాత్రి పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు అతన్ని జిల్లా ఆస్పత్రి తరలించగా, అక్కడ చికిత్సలు పొందుతూ మృతి చెందాడు. తంబళ్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వేసవిలో దాహార్తి తీర్చడం అభినందనీయం

పులివెందుల రూరల్, మే 30,

ప్రభాతవార్త ః



వేసవిలో పులివెందులలోని ఆయా ప్రాంతాల్లో ప్రయాణికులు, బాటసారుల దాహర్తి తీర్చడం అభి నందనీయమని మున్సిపల్ ఇన్‌ఛార్జ్ వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్, ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. కౌన్సిలర్లు కోడిరమణ, పార్నపల్లె కిషోర్ ఈ ఏడాది కూడా పాత ఆర్టీసీ బస్టాండు, గాంధీ కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పా టు చేసి 50రోజులు పూర్తయిన సందర్భంగా మంగళవారం వారు సత్కరించారు. పేదలకు ఉపయోగపడేలా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా యూనివర్శిటీ పోటీల్లో వైవీయూకి కాంస్యం

వైవీయూ, మే 30, ప్రభాతవార్త:



ఈ నెల 29 నుండి ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరుగుతున్న ఖేలో ఇండియా యూనివర్శిటీ అథ్లెటిక్స్ పోటీల్లో యోగి వేమన విశ్వవిద్యాలయానికి చెందిన షేక్ మోహిద్దిన్ హైజంప్ నందు 2.06 మీటర్లతో కాంస్య పతకం సాధించారు. ఇతను సాధించిన విజయాన్ని సంతోషిస్తూ వైవీయూ వీసీ ఆచార్య చింత సుధాకర్, రిజిస్ట్రార్ వై.పి. వెంకట సుబ్బయ్య, ప్రిన్సిపల్ ఆచార్య కె. కృష్ణారెడ్డి, సెక్రటరీ స్పోర్ట్సు బోర్డు వైవీయూ డాక్టర్ కె. రామసుబ్బారెడ్డిలు అభినందించారు.

## పరిహారం ఇస్తామని.. ఇప్పుడు తగ్గిస్తే ఎలా

**- ఆర్డీవోను కలిసిన రైతులు**

పులివెందుల రూరల్, మే 30, ప్రభాతవార్త ః



ఆస్తిపత్రాలు సేకరించే సమయంలో ఎకరాకు రూ.8.10లక్షలు పరిహారం ఇప్పిస్తామని చెప్పారని, ప్రస్తుతం రూ.7లక్షలు మాత్రమే ఇస్తామనడం తగదని బాధిత రైతులు మంగళవారం ఆర్డీవో వెంకటేషును కలిశారు. గ్రీన్‌ఫీల్డ్ హైవేకి సంబంధించి భూములు కోల్పోతున్న రైతులు అన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, బాలిరెడ్డి, రామసూరారెడ్డి, తదితరులు ఆర్డీవోను కలిసి వినతిపత్రం సమర్పించారు. భూములు సేకరించేటప్పుడు తహసీల్దారు మమ్మల్ని పిలిపించి ఆస్తికి సంబంధించిన పత్రాలను అడిగినప్పుడు ఎకరాకు రూ.8.10లక్షలు ధర నిర్ణయించినట్లు సమావేశంలో తెలిపారన్నారు. అందుకే రైతులందరు ఒప్పుకున్నామన్నారు. ఇప్పుడు చింతలజూటూరు, వేల్పుల గ్రామాలకు సంబంధించి ఎకరాకు రూ.7.00లక్షలు ఇస్తామని, మిగిలిన రూ.1.10లక్షలు త్వరలోనే ఇస్తామని చెప్పడం ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన ఆర్డీవో మీ అర్జీని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## రిజిస్ట్రేషన్ ఛార్జిల పెంపుతో సామాన్యుల ఇబ్బందులు

వేంపల్లె, మే 30, ప్రభాతవార్త ః



రాష్ట్రంలో మరోసారి రిజిస్ట్రేషన్ల ఛార్జిలను పెంచేందుకు వైకాపా ప్రభుత్వం సిద్ధమైందని తెదేపా రాష్ట్ర మైనార్టి కార్పొరేషన్ మాజీ డైరెక్టరు ఎస్‌ఎండి షబ్బీర్, జిల్లా రైతు అధ్యక్షుడు బాలస్వామిరెడ్డిలు అన్నారు. వేంపల్లెలో మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతీది పెంచడమే ఆనవాయితిగా పెట్టుకున్నారన్నారు. విద్యుత్ బస్సు ఛార్జిలు, పెట్రోలు, డీజిల్ మీద సెస్సు, గృహనిర్మాణాలకు ఉపయోగపడే సిమెంటు, కడ్డీలు, కొండరాళ్లు, మట్టిసైతం సెస్సుల రూపంలో ధరలు పెంచేశారన్నారు. రిజిస్ట్రేషన్ ఛార్జిల పెంపుతో సామాన్యులకు ఇబ్బందులు తప్పవన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఇలా పెంచిన ధరలు సామాన్యులకు నెత్తిమీద గుదిబండలా ఉందన్నారు. ఈ సమావేశంలో తెదేపా నాయకులు పి.వి.రమణ, మైనార్టి మండల ప్రధాన కార్యదర్శి మాబుషరీఫ్, గోటూరు నాగభూషణం, రామసుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రొద్దుటూరు మే 30, ప్రభాతవార్త



పౌర గ్రంథాలయశాఖ ఆదేశాల మేరకు రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయం ఆద్వర్యంలో వసంతపేట మున్సిపల్ స్కూలు నందు నిర్వహిం చిన సమ్మర్ క్యాంపులో భాగంగా మంగళవారం 25 మంది విద్యార్థులు హాజరయ్యారు. జిరాఫీ చెస్ కోచ్ గంగా ధర్ రెడ్డి విద్యార్థులకు క్యారమ్స్, లూడో, జిరాఫీచెస్ షటిల్ ఆటల పోటీలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల పోటీల వలన విద్యార్థు లకు పట్టుదల, చురుకుదనం జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. యోగా టీచర్ వెంకటసుబ్బమ్మ యోగా శిక్షణ ఇచ్చారు. కార్య క్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రార సాహెబ్ చెస్ కోచ్ లు, అరవింద్, తేజస్వులు, హైస్కూలు సిబ్బంది. రెహ్మాన్ ఖాన్, శారద విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం... వ్యక్తి అరెస్టు

పెద్దతిప్ప సముద్రం మే 30, ప్రభాతవార్త

పెద్దతిప్ప సముద్రం మండలంలోని తుమ్మరకుంట గ్రామపంచాయతీ కి చెందిన కాపుపల్లి వద్ద బూర్లపల్లి గ్రామానికి చెందిన చిన్నగూటం నరేష్ అనే వ్యక్తి మంగళవారం అక్రమ కర్ణాటక మద్యం తీసుకువస్తుండగా నిందితున్ని పోలీసులు గుర్తించి అతని వద్దనున్న కర్ణాటక అక్రమ మద్యం 90 ఎం.ఎల్ హై వాట్స్ చీర్స్ విస్కీ 90 మద్యం ప్యాకెట్లు తెల్లటి సంచిలో భుజాన వేసుకొని రోడ్డు వైపు మార్గాన వెళ్తుండగా పి టీఎం ఎస్ఐ రవీంద్రబాబు నిందితున్ని అరెస్టు చేసి అతని వద్ద ఉన్న కర్ణాటక మధ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## జగనన్న మొదటి సంతకానికి నాలుగేళ్లు

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు, మే 30, ప్రభాతవార్త:



రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం పొంది ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రజల విశ్వాసాన్ని పొందాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మంగళవారం స్థానిక కూరగాయల మార్కెట్ ఆవరణలో వైసీపీ శ్రేణుల మధ్య వేడుకగా నిర్వహించిన జగనన్న మొదటి సంతకానికి నాలుగేళ్లు అనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా జగన్ ప్రజాసంకల్ప యాత్రలో ప్రజల కష్ట నష్టాలను తెలుసుకొని ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని కొనియాడారు. గత టిడిపి ఐదేళ్ల పాలనలో చంద్రబాబు నాయుడు 600 లకు పైగా వాగ్దానాలు చేసి అధికారం చేపట్టిన అనంతరం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని విమర్శించారు. మోసపూరితమైన ఆలోచనలు గల చంద్రబాబు ని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మునిరెడ్డి పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు తుపాకుల వెంకటరమణ ఉప్పర మురళి కౌన్సిలర్లు వరుకూటి ఓబులరెడ్డి కమల్ భాష కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ పాలగిరి ఖాజా టౌన్ బ్యాంక్ ఉపాధ్యక్షులు అక్రమ్ మహమ్మద్ గౌస్ కూరగాయల మార్కెట్ అధ్యక్షులు జాఫర్ హుస్సేన్ సెక్రెటరీ దాదా పీర్ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో నేటి నుండి యువగళం పాదయాత్ర

షెడ్యూలు వెల్లడించిన టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌రెడ్డి

ప్రొద్దుటూరు మే 30, ప్రభాతవార్త



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర బుధవారం సాయంత్రం 4:30 నిమిషాలకు చౌడూరు దగ్గర ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రవేశిస్తుందని ఇప్పటికే భారీ ఎత్తున స్వాగతం చెప్పేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాల యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బుధవారం సాయంత్రం నాలుగున్నర గంటలకు ప్రొద్దు టూరు నియోజకవర్గంలో నారా లోకేష్ పాదయాత్ర ప్రవేశిస్తుందన్నారు. అక్కడినుండి పెద్ద శెట్టిపల్లె మీదుగా చౌటపల్లి వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. రాత్రి అక్కడే బస చేస్తారన్నారు. అనంతరం 4 గంటలకు అక్కడి నుండి పాద యాత్ర మొదలై బొల్లవరం మీదుగా వెంకటేశ్వర కొట్టాలు, రిషి అపార్ట్మెంట్, జీవనజ్యోతి హైస్కూల్ మీదుగా ఆర్ట్స్ కాలేజీ రోడ్డుకు పాదయాత్ర చేరుకుం టుందన్నారు అక్కడనుండి గురువయ్య తోట మీదుగా రామేశ్వరం రోడ్డు లోని సాయిబాబా దేవాలయం మీదుగా వన్ టౌన్ సర్కిల్ కు చేరుకుంటుం దన్నారు. అనంతరం డిఎస్పి కార్యాలయం మీదుగా ఎల్ఐసి ఆఫీసు, గవిని సర్కిల్ కు చేరుకొని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తారన్నారు. అనంతరం అమ్మవారి శాలను సందర్శించి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు తీసుకుంటారన్నారు అనంతరం బంగారు అంగళ్లు మీదుగా చౌహుశేన్ వలి దర్గాకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు. అనంతరం లైట్ పాలెం చేరుకొని రాత్రి 8 గంటలకు శివాలయం కూడలిలో నిర్వహించే బహి రంగ సభలో నారా లోకేష్ పాల్గొంటారని వివరించారు. బహిరంగ సభ అనం తరం మైదుకూరు రోడ్డు మీదుగా పిఎన్ఆర్ ఎస్టేట్ చేరుకొని రాత్రి అక్కడే బస చేస్తారన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక బిసిలతో నిర్వహించే ఆత్మీయ సమావేశంలో నారా లోకేష్ పాల్గొంటారన్నారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు పాదయాత్ర మొదలై ఐదు గంటలకు బొజ్జవారిపల్లె గ్రామ క్రాస్ నుండి మైదుకూరు నియోజకవర్గం లో పాదయాత్ర అడుగుపెట్టడంతో ప్రొద్దు టూరు నియోజక వర్గంలో పాదయాత్ర పూర్తవుతుందన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులందరూ బాధ్యతాయుతంగా నారా లోకేష్ యువ గళం పాదయాత్రను విజయవంతం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు శాఖ సూచించిన మేరకు నలుమూలల నుండి వచ్చే కార్యకర్తలు నాయకులు వాహనాలను ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బహిరంగ సభ అనంతరం జాగ్రత్తలతో ఇళ్లకు చేరుకోవాలని ఆయన సూచించారు.

## అభివృద్ధిని చెప్పుకోవడం లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడమా?

మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు మే 30, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజక వర్గంలో నాలుగేళ్లుగా వైసిపి పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించే ప్రయత్నం చేయడం టిడిపి నేత లోకేష్ యువగలం పాద యాత్రను అడ్డుకోవడం అని మున్సిపల్ వైస్‌చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి పేర్కొన్నారు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం చైర్పర్సన్ ఛాంబర్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేసిన విమర్శలపై ఆయన ఘాటుగా స్పం దించారు. 2014 -19 టీడీపీ పాలనలో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదని నాలుగు ఏళ్ల వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధిని ఆధారాలతో ప్రజలకు టిడిపి నేత లోకేష్ కు వివరించే ప్రయత్నం చేయడాన్ని లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడమంటారా అని వరదను ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఏ రాజకీయ పార్టీ కైనా ప్రచారం చేసుకునే హక్కు ఉంటుందన్నారు. ప్రజాస్వామ్య బద్దంగానే ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించే ప్రయత్నం చేశామన్నారు. అభివృద్ధి చేసి ఉంటే ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలని ఆయన సవాల్ విసిరారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వైసిపి చేసిన అభివృద్ధిని చూసి మాట్లాడాలని హితవు పలికారు. సమావేశంలో కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులపై దాడి చేసిన ఆర్ఎస్ఎస్, బజరంగ్‌దళ్‌ను నిషేధించండి

– రాజస్థాన్ సీఎంకు లేఖ

కడప వైద్యవిభాగం, మే 30, ప్రభాతవార్త:



రాజస్థాన్ రాష్ట్రంలోని కోట అనే జిల్లా కేంద్రంలో ఇటీవల సౌదీ అరేబియాకు హజ్ యాత్రకు బయలుదేరిన ముస్లిం హజ్ యాత్రికులపై పాశవికంగా దాడి చేసిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బజరంగ్ దళ్‌ను వెంటనే నిషేధించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు పఠాన్ మహ్మద్ అలీఖాన్ రాజస్థాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్‌కు రాసిన లేఖను విడుదల చేశారు. రాజస్థాన్ నుంచి బయలుదేరిన హజ్ యాత్రికుల రెండు బస్సులపై ఆర్ఎస్ఎస్, బజరంగ్‌దళ్ గూండాలు అమానుషంగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీష్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ విజయ అవకాశాలను దెబ్బతీసే విధంగా మత విద్వేశం సృష్టి స్తున్నారని ధ్వజమెత్తారు. దీన్ని వెంటనే ఆపని పక్షంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు దేశాన్ని మరింత భయానక పరిస్థితులలోకి నెట్టేసి సాధారణ పరిస్థితులను దిగజార్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, జిల్లా బీసీ సెల్ కన్వీనర్ కుళాయప్ప పాల్గొన్నారు.

## పార్లమెంటులో రాజదండం - ప్రజాస్వామ్యానికి భంగం

– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఏ సత్తార్

కడప వైద్యవిభాగం, మే 30, ప్రభాతవార్త:



రాష్ట్రపతిని ఆహ్వానిస్తే ప్రొటోకాల్ ప్రకారం రాష్ట్రపతి చేతనే ప్రారంభింప చేయాలి. కనుక నూతన పార్లమెంటు భవన ప్రారంభానికి గిరిజన మహిళ అయిన ద్రౌపది ముర్మును పిలవకుండా అవమానానికి గురి చేశారు. మోదీ ఏ పార్లమెంటు భవనాన్ని ప్రారంభించాడు. కనీసం ఆమెకు ఆహ్వానం కూడా పంప లేదు. ఈ విషయాన్ని పక్కదోవ పట్టించ దానికి సింగల్ రాజదండం విషయం ముందుకు తీసుకువచ్చారు. భారత ప్రజా స్వామ్య సౌధం అయిన పార్లమెంటు భవనంలో సింగల్ రాజదండం ప్రతిష్ట చేశారు. రాచరిక పరిపాలన అవశేషాన్ని పార్లమెంటులో పెట్టారు. ఈ దేశంలో మళ్లీ రాచరిక పరిపాలన చేయడం కోసం ఏక వ్యక్తి నియంతృత్వ పాలన కొనసాగించడం కోసం ఈ రాజ దండం డ్రామా. రాజ్యాంగ స్థానంలో మనస్మృతి అమలులోకి తీసుకురావాలనే ఆర్ఎస్ఎస్ ఆలోచనలకు సింబాలిక్‌గా ఇలాంటి కుట్రపూరిత చర్య అమలులోకి తీసుకు వచ్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దేశాన్ని రాచరికం నియంతృత్వం వైపు మళ్లించి మన స్మృతిని అమలులోకి తీసుకురావాలనే కుట్ర ఆర్ఎస్ఎస్‌గా స్పష్టం అవుతోందన్నారు. పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి ఒక దళిత మహిళ అయిన గిరిజన మహిళను ఆహ్వానించకపోవడం మనువాదలో అంతర్భాగమే. ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలను ఉల్లంఘించినట్లే అవు తుంది. సాధువులతో సన్యాసులతో లౌకిక ప్రజాస్వామ్య పార్లమెంటు భవనాన్ని నింపేయడం చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.

## మానవసేవే మాధవ సేవ

భారత సెంద్రీయ వాణిజ్యపనుల శాఖ కమిషనర్ ప్రీతిహరీష్

ఖాజీపేట, మే 30, ప్రభాతవార్త:



భారతదేశ వ్యాప్తంగా సామాజిక రంగంలో సేవలు అందించిన ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు ఆంధ్ర అసోసియేషన్, న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో భారతదేశ వ్యాప్తంగా వివిధ సేవా రంగాలలో నిస్వార్థ సేవలు చేసిన స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు సేవా పుర స్కారాలకు 100 సంస్థలు ఎంపిక చేశారు. వీరందరికీ ఢిల్లీలోని ఆంధ్ర అసోసి యేషన్ మీటింగ్ ఆడిటోరియంలో జరిగిన పురస్కార ప్రధాన సభలో కడప జిల్లా ఖాజీపేట మండలం అప్పన్నపల్లి గ్రామా నికి చెందినటువంటి లిమీకోసం సేవా సంస్థకు మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ పురస్కారం -2023కు ఎంపికైనది. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ సామాజిక రంగాలలో కడప జిల్లా మారుమూల గ్రామాలు పేద ప్రజలకు చేసిన సామాజిక సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేసినట్లు ఆంధ్ర అసోసి యేషన్ నిర్వాహ కులు తెలిపారు. ఈ పురస్కారంను భారత కేంద్రీయ వాణిజ్య పనుల శాఖ ముఖ్య కమిషనర్ ప్రీతి హారిత్, ఇన్కమ్ ట్యాక్స్ డిప్యూటీ డైరెక్టర్ అమిత్, ఇన్కమ్ ట్యాక్స్ ఇన్స్పెక్టర్ జితేంద్ర, ఇన్కమ్ ట్యాక్స్ సూపరింటెండెంట్ నాగే శ్వరరావు చేతుల మీదుగా సేవా సంస్థ అధ్యక్షుడు పి. విష్ణు వర్ధన్ పురస్కారంను తీసుకున్నారు. ఈ పురస్కారం సామాజిక సేవలను మరింత విస్తృత చేయవల సిన బాధ్యతను గుర్తు చేసిందని పుష్కారగ్రహీత పి. విష్ణు వర్ధన్ అన్నారు

## ధార్మిక విద్య విద్యార్థులకు ఎంతో అవసరం

– జేవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.ఎండీ తాహిర్

కడప వైద్యవిభాగం, మే 30, ప్రభాతవార్త:



కడప నగరంలోని రవీంద్రనగర్ లో ఉన్న మాదరస ఎ ఇర్ఫాన్ ఉల్ రశాద్ నందు లజనతుల్ ఉలమా కమిటీ సెక్రటరీ హజరత్ మౌలానా షేక్ మొహమ్మద్ అలీ రాషాది ఆధ్వర్యంలో మే 1వ తేదీ నుంచి 30 వరకు ఉచిత ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ ఉచిత ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్ నందు సుమారు 90 మంది విద్యార్థులు ఉచిత క్యాంప్‌ను సద్వినియోగం చేసుకున్నారు. సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా ఇస్లామిక్ విద్యలో ఉన్నత విద్యను అభ్యసించిన వారికి ఖురాన్ పూర్తి చేసిన వారికి సర్టిఫి కెట్లు ఇచ్చి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.ఎండీ తాహిర్ పాల్గొన్నారు. అనంతరం వారిరువురు మాట్లాడుతూ తప్పకుండా ధార్మిక విద్య చిన్నారులకు ఎంతో అవసరమని ధార్మిక విద్య నేర్చుకున్న వారు తప్పుడు, చెడు మార్గాలలో పోరన్నారు. తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ విద్యార్థులకు ఆంగ్ల విద్యతో పాటు తమ ధార్మిక విద్యను కూడా నేర్పించాలన్నారు. మాదరస ఏ ఇర్ఫాన్ ఉల్ రషాద్ సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖుతుబుద్దీన్, రసూల్ ఖాన్, షావల్లీ ఖాన్, మదరసా గురువు మౌలానా సజ్జద్ పాల్గొన్నారు.

## కొడాలి కుక్క.. కాపు బలిజల జోలికొస్తే నాలుక కోస్తాం..

– క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రం నుంచి తరిమికొడతాం

– విలేకరుల సమావేశంలో బలిజ నేతలు..

కడప వైద్యవిభాగం, మే 30, ప్రభాతవార్త:



ఓ వైపు నారా లోకేష్ పాదయాత్ర.. మరో వైపు మహానాడు ఘన విజయ వంతంతో కొడాలి నాని జగన్ మద్యం తాగి కల్తీ గుట్కాలు తిని మతిభ్రమించి పిచ్చి తలకెక్కి కాపు బలిజలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కొడాలి కుక్క వెంటనే కాపు బలిజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేదంటే కారుకూతలు కూసిన నీ నాలుక కోస్తామని రాష్ట్రం నుంచి తరిమికొడతామని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ హెచ్చరించారు. ఆయన మంగళవారం హరి టవర్స్‌లో జిల్లా బలిజ సంఘం అధ్యక్షుడు గోపిశెట్టి నాగరాజుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కాపు, బలిజల గురించి పిచ్చి కుక్క కొడాలి నాని ఇంత నీచంగా మాట్లాడుతుంటే వైసీపీలోని కాపు మంత్రులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఎంపీలు నోరు మెదపకపోవడం కాపులు చేసుకున్న దౌర్భాగ్యమన్నారు. కొడాలి నానిని సీఎం జగన్ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బలిజ సంఘం నేతలు గంధం మోహన్, తోట రామచంద్రయ్య, గంధం ప్రసాద్, దండు సుబ్బరాయుడు, జింకా శ్రీనివాసులు, కొత్తపల్లి వెంకటయ్య, ఆకుల చలపతి పాల్గొన్నారు.

## స్పందనపై తక్షణమే స్పందించండి

– తహసీల్దార్ భీమేశ్వరరావు

తంబళ్లపల్లె, మే 30, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన స్పందన సమస్యలపై తక్షణమే యుద్ధ ప్రాతిపదికన స్పందించాలని తహసీల్దార్ భీమేశ్వర రావు ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవో ఆనంద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన అధికారుల సమీక్షలో ఆయన మాట్లాడుతూ మండలంలో స్పందనపై వచ్చిన సమస్యలను అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో కూలంకషంగా విచారణ చేసి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మండలంలోని రెవెన్యూ సమస్యలు, ఇతర శాఖల సమస్యలు, గతంలో పరిష్కారం కాని సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం చేయాలని పరిష్కారం కాని సమస్యలను అందుకు గల కారణాలను అన్వేషించాలన్నారు. స్పందన కార్యక్రమానికి ప్రత్యేకంగా ఓ రిజిష్టరును ఏర్పాటు చేసి వివరాలు పొందుపరచుకోవాలన్నారు. మండలంలోని ఎస్సీ, ఎస్టీలకు మౌలిక సదుపాయాలతో పాటు స్మశాన వాటికలు ఏర్పాటు, కుల వివక్షత ఉంటే అక్కడికక్కడే పరిష్కరించాలని పరిష్కారం కాకపోతే వెంటనే తన దృష్టికి తేవా లని సూచించారు. ఎంఈవో త్యాగరాజు మాట్లాడుతూ విద్యాశాఖకు సంబంధించి వచ్చిన స్పందన అర్జీలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్నట్లు చెప్పారు. ఏపీవో రామన్న మాట్లాడుతూ ఉపాధి హామీ పనులపై ఇప్పటి వరకు స్పందనలో ఎలాంటి ఫిర్యాదులు రాలేదని వస్తే పరిష్కారానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఎంపీడీవో ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అధికార యంత్రాంగం ఏ శాఖకు సంబంధించి స్పందనలో సమస్యలు వస్తే ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్జీదారుని సంతృప్తి పరచాలన్నారు. అధికారులు స్పందన పరిష్కారానికి ముందుం డాలని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కార్య దర్శులు, వీఆర్వోలు, పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులకు పెద్దపీట వేయండి

– డీఎల్‌పీవో విజయకుమారి

తంబళ్లపల్లె, మే 30, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని సచివాలయాల పరిధిలో అధికారి యంత్రాంగం పారిశుద్ధ్య పనులకు పెద్దపీట వేయాలని డీఎల్‌పీవో విజయకుమారి సూచించారు. మంగళవారం ఎంపీడీవో ఆనంద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ పంచాయతీల పరిధిలో నిర్మించిన చెత్త నిల్వ కేంద్రాలపై దృష్టి సారించాలని నిత్యం సేకరించిన చెత్త డంపింగ్ యార్డుకు చేర్చాలన్నారు. డంపింగ్ యార్డులో నీటి సౌకర్యంతో పాటు నేమ్ బోర్డు, స్లోగన్స్ కచ్చితంగా ఉండాలన్నారు. ప్రతి పంచాయతీ కార్యదర్శి పన్నుల వసూళ్లపై దృష్టి సారించి పన్నులు వసూలు చేసి పంచాయతీల అభివృద్ధికి ఖర్చు చేయాలని సూచించారు. పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహించరాదని స్థానిక సచివాలయ సిబ్బంది లేక వాలంటీర్ల ద్వారా పన్ను వసూళ్లను చేపట్టాలన్నారు. పంచాయతీలలో వేస్తున్న లే అవుట్లపై నిఘా పెంచాలని అందుకు సంబంధించిన సూచనలు సలహాలు సంబంధిత ఈవోపీఆర్డీ వద్ద పొందాలన్నారు. పంచాయతీల నిర్వహణపై ఈవో ఆర్డీ నిత్యం పర్యవేక్షించి కార్యదర్శుల విధి విధానాలపై వారికి సూచనలు ఇవ్వాలన్నారు. పంచాయతీల అభివృద్ధికి స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో కార్యదర్శులు ముందుకు వెళ్లాలన్నారు. పంచాయతీల పనితీరుపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ప్రతి శనివారం నివేదికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పంచాయతీల పనితీరుపై ఎంపీడీవోతో పాటు ఈఓఆర్డీల పర్యవేక్షణతో అభివృద్ధికి దోహద పడాలన్నారు. ఈ సమీక్షలో ఇన్‌ఛార్జి ఈవోఆర్డీ రాజశేఖర్ నాయక్, మండలంలోని కార్యదర్శులు పాల్గొన్నారు.

## దళితులు తమ హక్కులను కాపాడుకోవాలి

– తహసీల్దార్ భీమేశ్వరరావు

తంబళ్లపల్లె, మే 30, ప్రభాతవార్త:



దళితులు రాజ్యాంగం కల్పించిన తమ హక్కులను కాపాడుకోవాలని తహసీల్దార్ భీమేశ్వరరావు సూచించారు. మంగళవారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా తంబళ్లపల్లె తూర్పు హరిజనవాడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సమస్యలను నిస్సంకోచంగా తెలపాలని పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దళితవాడలో మౌలిక సదుపాయాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, మురికి నీటి కాలువలు, విద్యుత్తు, ఇళ్ల పట్టాలు, పక్కా గృహాల నిర్మాణాలు ఇంకా పలు సమస్యలపై ఆయన ఆరా తీశారు. తూర్పు హరిజనవాడ గ్రామస్థులకు ముఖ్యంగా స్మశాన వాటిక లేక అక్కమ్మ చెరువులోనే దహన క్రియలు జరుపుకుంటున్నట్లు వాపోయారు. తమ గ్రామంలోని సమస్యలను తహసీల్దారు ముందు మొరపెట్టుకున్నారు. హరిజనవాడ సమస్యలపై ఆయన స్పందించి యుద్ధ ప్రాతిపదికన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్మశాన వాటికకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ఏర్పాటు చేస్తామని అదే విధంగా భూమి లేని నిరుపేదలకు అసైన్‌మెంట్ ల్యాండ్ పంపిణీకి సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అశోక్, పంచాయతీరాజ్ ఏఈ హరినాథ్, సీడీపీవో నాగవేణి, ఏఎస్ఐ రెడ్డప్ప నాయక్, వీఆర్వోలు శ్రీరాములు, రమణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు తక్షణం పరిష్కరించాలి

– ఏపీ జేఏసీ నాయకులు

కడప వైద్యవిభాగం, మే 30, ప్రభాతవార్త:



ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం కడప కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరావతి జేఏసీ అనుబంధ సంఘాల నాయకులు ఏఐటీయూసీ నాయకులు నాగసుబ్బారెడ్డి, ఇల్లా అధ్యక్షులు జనరల్ సెక్రటరీ జీవన్ చంద్రశేఖర్, కృష్ణ కుమార్ పాల్గొన్నారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రధానంగా ఉన్న సమస్యలలో ఉద్యోగులు తమ సొంత అవసరాల కోసం దాచుకున్న డబ్బులు కూడా అవసరా నికి చెల్లించకపోవడంతో పిల్లల పెళ్లిళ్లు, ఆసుపత్రులకు, చదువులకు, తదితర అత్యవసర పనులు కూడా వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి ప్రస్తుతం ఉంద న్నారు. 11వ పీఆర్సీలో పొందుపరిచిన క్యాడర్ వారి స్కేల్‌ను వెంటనే అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని డీఏలు తక్షణమే అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచాలన్నారు. సీనియర్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. వైద్యరంగంలో పనిచేస్తున్న డాక్టర్లు, నర్సులు, ఏఎన్ ఎంలు ఇతర పారా మెడికల్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు నాగసుబ్బారెడ్డితో పాటు అమరావతి జేఏసీ వైస్‌చైర్మన్ పురుషోత్తం, మహిళా నాయకురాలు అనురాధ, అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నాయ కులు దివాకర్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాము, బాల వెంకటేష్, శ్రీనివాసులరెడ్డి, కార్మిక పరిషత్ నాయకులు రఘురాముడు పాల్గొని ప్రసంగించారు.

## విద్యుత్తు కోతలతో తీవ్ర ఇబ్బందులు

కడప వైద్యవిభాగం, మే 30, ప్రభాతవార్త:



కడప నగరంలోని ప్రజానీకం విద్యుత్తు అంతరాయాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రముఖ సంఘ సేవకుడు సయ్యద్ సలావుద్దీన్ తెలిపారు. నగరంలోని ఓల్డ్ సిటీలో ప్రతి ఇంటికి ఏసీలు ఎక్కువగా ఉండడంతో ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతున్నాయని వీటి పరిష్కారం కోసం విద్యుత్తు ఏడీ చాన్‌బాషాను కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజల ఇబ్బందులు తొలగించాలని ఆయన కోరారు. అందుకు స్పందించిన ఏడీ విద్యుత్తు అంతరాయం లేకుండా చూస్తామని తెలపడం సంతోషంగా ఉందన్నారు.

## ప్రభుత్వ వైద్య ఆసుపత్రిని, అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేసిన జెసి

వీరబల్లి మే 30, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ వైద్య ఆసుపత్రిని, అంగన్వాడికి అంగన్వాడి సెంటర్‌ను మంగళవారం అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ పరమాన్ మహమ్మద్ తనిఖీ చేశారు ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న వైద్య అధికారులను సిబ్బందితో కలిసి పలు వైద్య సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా మండలంలోని ప్రజల్లో చాలా వరకు రక్త హీనత ఉందని డాక్టర్లు తెలుపగా . ప్రజలను రక్త హీనత నుండి కాపాడుటమే కాకుండా ప్రజలకు మంచి వైద్యం అందించి ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభు త్వం ఆరోగ్యం విషయంలో ముందడుగు వేస్తున్నాదని ప్రజలకు మంచి వైద్యం అందించాలినే ఉద్దేశంతో ప్రతి ప్రభుత్వం ఆసుపత్రిలో ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడమే కాకుండా కావాల్సిన వైద్య పరీక్షలతో పాటు మందులు కూడా సరఫరా చేస్తున్నాదని అన్నారు. కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్కరికి మంచి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి చూసించారు. అన్నాతరం ఓపి రికార్డులను పరుశీలించారు. అనంతరం మండల కేంద్రంలో ఉర్దూ పాఠశాల వద్ద ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలంచడం జరిగింది అక్కడ ఉన్న అంగన్వాడీ సిబ్బం దితో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న విలువైనా పౌష్టిక ఆహారాన్ని బాలింతలకు గర్భవతులకు పిల్లలకు సక్రమంగా అందించాలని చెప్పారు అక్కడికి హాజరైన గర్భవతులు బాలింతలతో ఆయన మాట్లాడుతూ వారికి సూచనలు సలహాలు ఇచ్చారు అనంతరం రాజంపేటకు వెళుతూ ఆయన సానేపాయి అంగన్వాడి సెంటర్‌ని పరిశీలించడం జరిగింది కార్యక్రమంలో డిఎం హెచ్వో కొండయ్య తాసిల్దార్ తాసిల్దార్ తులసమ్మ, వైద్యాధికారులు వినయ్‌బాబు, మనీషా, ఎంపీడీవో మల్లేశ్వరి, వైద్య, రెవెన్యూ, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## నారాలోకేష్ పాదయాత్రను జయప్రదం చేయండి

ప్రొద్దుటూరుఅర్బన్ మే 30, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో నేటి నుంచి ప్రారంభమయ్యే నారా లోకేష్ పాదయాత్రను టిడిపి పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ శాసనసభ్యుడు నంద్యాల వరదరాజుల రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం సాయంత్రం నుంచి ప్రొద్దు టూరు నియోజకవర్గంలోని చౌడూరు గ్రామం వద్ద నుండి టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్ర ప్రారంభ మవుతుందని, ఈ కార్యక్రమంలో తాను, తన అనుచరులు పాల్గొని నారా లోకేష్ కు ఘనంగా ఆహ్వానం పలుకుతామని, అనంతరం ఆయనతో సమావేశమౌతామన్నారు. నారా లోకేష్ పాల్గొనే పాదయాత్ర మార్గంలో వైసీపీ నాయకులు ఫ్లెక్సీలు కట్టి తప్పు చేస్తు న్నారని, గతంలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు టిడిపి నాయ కులు, కార్యకర్తలు కానీ ఎటువంటి ఆక్షేపణలు అడ్డంకులు చేయలేదని వైసీపీ నాయకులు తెలుసుకోవాలన్నారు. వైసిపి నాయకులు చేస్తున్న ఆటంకాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు కాలంలో ప్రజలు వారికి తగిన బుద్ధి చెబు తారన్నారు. ఈ సమావేశంలో మాజీ శాసనమండలి సభ్యుడు బచ్చల పుల్ల య్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు అమీర్, వద్ది బాలుడుపాల్గొన్నారు.

## వైసీపీ సుపరిపాలనకు నాలుగేళ్లు పూర్తి

– ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం, మే 30, ప్రభాతవార్త:



వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్ల పరిపాలన పూర్తి అయిందని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో వంద శాతం ఇచ్చిన హామీలు అమలు చేయడం జరిగిందని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్ర నాథ్‌రెడ్డి అన్నారు. మంగళ వారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. నాలుగేళ్ల సుపరిపాలన సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లా డుతూ టీడీపీ మహానాడులో ఇచ్చిన హామీలు ఆచరణకు సాధ్యం కాదని కేవలం ప్రజలను మభ్య పెట్టేందుకే అని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను నవ రత్నాల పేరుతో సంక్షేమ ఫలాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు రాజోలి వీర నారాయణరెడ్డి, నగర పంచాయతీ ఛైర్మన్ మేరీ, వైస్ ఛైర్మన్లు సాదిక్, శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుల్లారెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ రాజోలు నిఖిల్‌రెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## అరుణాచలానికి ప్రత్యేక బస్సు

ప్రొద్దుటూరు క్రైం, మే 30, ప్రభాతవార్త:

ప్రయాణికుల సౌకర్యార్థం ప్రొద్దుటూరు నుంచి అరుణాచలం వెళ్లేందుకు జూన్ 3వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రత్యేక ఇంద్ర ఏసీ బస్సు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రొద్దుటూరు డిపో మేనేజర్ తెలిపారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాను, పోను టికెట్ ధర ప్రొద్దుటూరు నుంచి రూ.1600 అని తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీఆన్‌లైన్.ఇన్ నందు బుక్ చేసుకునే అవకాశం ఉందన్నారు. మరిన్ని వివరాలకు 9966525210 నంబరును సంప్రదించవచ్చన్నారు.

## గంగమ్మ తల్లి ఆలయ హుండీ లెక్కింపు

లక్కిరెడ్డిపల్లె, మే 30, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి ఆలయ హుండీ లెక్కింపు మంగళవారం జరిగింది. హుండీ ఆదాయం రూ.2.44లక్షలు వచ్చినట్లు ఆలయ చైర్మన్ సామల నరసింహారెడ్డి, కార్య నిర్వహణాధికారి రవీంద్రరాజు తెలిపారు. ఈ హుండీ ఆదాయం మార్చి 29వ తేదీ నుంచి మే 29 వరకు వచ్చిన ఆదాయమన్నారు. గంగమ్మ హుండీ ఆదా యాన్ని బ్యాంక్ అకౌంట్‌లో జమ చేసి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు వినియో గిస్తా మన్నారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్, కార్యనిర్వహణాధికారితో పాటు ఇన్‌స్పెక్టర్ ఎస్. జనార్ధన్, కమిటీ సభ్యులు సుబ్బరాయుడు, ఈశ్వరయ్య, గోవిందాచారి, ఆలయ ప్రధాన అర్చకులు ఆదిమూలం రెడ్డి శేఖర్ పాల్గొన్నారు.

## 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంపై సమీక్ష

కలికిరి, మే 30, ప్రభాతవార్త:



మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంపై ఎంపీడీవో గంగయ్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించాలన్నారు. సమస్యలపై వచ్చిన అర్జీలకు సంబంధించి సంబంధిత అధికారులు సమన్వయంతో గ్రామానికి వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో అధికారులను ఆదేశించారు. సచివాలయాల్లో స్పందన కార్యక్రమంలో వచ్చిన సమస్యలపై కూడా అధికారులు స్పందించా లన్నారు. గ్రామాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ ముజిబర్ రహమాన్, ఏపీవో సుజాత, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏఈ చక్రపాణి, ఇరిగేషన్ ఏఈ దమరుకం, పంచాయతీ కార్యదర్శులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం ముందుచూపే.. వాలంటీరు వ్యవస్థ




పులివెందుల, మే 30, ప్రభాతవార్త ః

సీఎం ముందుచూపుతోనే రాష్ట్రంలో వాలంటీరు వ్యవస్థను ఏర్పాటు చేశారని, దీంతో పరిపాలనను ప్రజల వద్దకు చేర్చడం జరిగిందని పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పులివెందులలో మంగళవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఓఎస్డీ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా వాలంటీర్లు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేసి పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాలను వాలంటీర్లకు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ హాఫీజ్, కమీషనరు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ బీమా మంజూరు

పెండ్లిమర్రి, మే 30, ప్రభాతవార్త:



కొత్తసంగటిపల్లె పంచాయతీ రేపల్లె గ్రామంలో ఆకస్మికంగా మృతి చెందిన వారికి దహన సంస్కారాల కోసం రూ.10వేలు షావలీ రవి, పుల్లేరు ఆనంద్ వారి కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ బీమా పథకం కింద ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ చేతుల మీదుగా మంగళవారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వెల్ఫేర్ అసిస్టెంట్ జయలక్ష్మి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంకుమార్చన, హోమములు

బ్రహ్మంగారి మఠం, మే 30 ప్రభాతవార్త :



జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి నివాస గృహం ప్రక్కన ఉన్నటువంటి సుమారు 400 సంవత్సరముల క్రితం ఉన్నటువంటి రామాలయాన్ని జీర్ణోద్ధరణ గావించి నూతన దేవాలయమును నిర్మించి ప్రతిష్ఠ కార్యక్రమాలను గత 3 రోజుల నుండి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం స్వామివారికి సుప్రభాత సేవ, వేద పారాయణ హోమములు, శ్రీరామ భద్ర మండల పూజ, సహస్ర నామం, సీతాదేవి శ్రీ సూక్త హోమములు, లక్ష్మణ, ఆంజనేయ స్వామి జాజి జాజిపర్తి శ్రీ మారెమ్మ శ్రీ మహాలక్ష్మీ పోతురాజు, దారుధ్వజ వాస్తు సర్వ దేవతా హోమము, నైవేద్య సమర్పణ, మంత్ర పుష్ప నీరాజనం, మహిళామనులతో కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం కోలాటములు, ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం శ్రీరామ చంద్ర శ్రీ సీతా మహాదేవి లక్ష్మీ స్వామి, ఆంజనేయ స్వామి, గ్రామ దేవత మారెమ్మ, దారుధ్వజ మహాలక్ష్మీ, పోతురాజు స్వాములవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను ఉదయం 8-10 గంటలకు జరుగునని, భక్తులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని రామాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# మానసిక రోగుల శ్రేయస్సుకై 'ఆరోగ్య చట్టం-1987'

బద్వేలు లీగల్, మే 30 ప్రభాతవార్త :

మానసిక రోగుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మానసిక ఆరోగ్య చట్టం-1987 (అమెండ్మెంట్ యాక్ట్ 14 ఆఫ్ 1987) పేర ఒక చట్టం చేసింది. ఈ చట్ట ప్రకారం మానసిక రోగుల విషయంలో పోలీస్ స్టేషన్ అధికారికి కొన్ని అధికారములు, విధులను కలుగజేసింది. తన పోలీస్ స్టేషన్ విచారణాధికార పరిధిలో ఎవరైనా మానసిక రోగి తనను తాను సంరక్షించుకోలేక విచ్చలవిడిగా తిరుగుతున్నట్లయితే అటువంటి వ్యక్తిని అదుపు లోనికి తీసుకొనడం, అయితే ఆ మానసిక రోగి తన అస్వస్థత వలన ఇతరులకు ప్రమాదకారిగా మారినట్లయితే సదరు పోలీసు అధికారి తప్పనిసరిగా అదుపు లోనికి తీసుకొని 24 గంటల లోపల (ప్రయాణ సమయమును మినహాయించి) ఆ మానసిక రోగిని సంబంధిత మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచడం, కొన్ని సందర్భాలలో ఆ మానసిక రోగి అతని బంధువు వద్ద ఉన్నా అతని గురించి ఆ బంధువు తగినంత శ్రద్ధ తీసుకొనకపోయినా లేక ఆ మానసిక రోగిని అదుపులో ఉంచుట అసాధ్యమైనా అతనిని సరిగా చూడకపోయినా ఇటువంటి సందర్భములలో పోలీసు అధికారి ఆ విషయమును మెజిస్ట్రేట్‌కు తెలియపరచడం చేయులాగుననూ, సదరు మానసిక రోగిని పోలీసులు నిర్బంధం లోనికి తీసుకొని మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచిన తరువాత పోలీసు అధికారి స్టేట్‌మెంట్‌ను మెజిస్ట్రేట్ రికార్డు చేయుటయేగాక అవసరమైనట్లయితే సాక్ష్యమును కూడా రికార్డు చేసి సదరు మానసిక రోగిని వైద్య పరీక్షకు పంపి తాత్కాలిక వైద్య సదుపాయము సరిపోదని అతని మానసిక స్థితిని బట్టి అతని సంక్షేమము మరియు ప్రజల భద్రత దృష్ట్యా అతనిని మానసిక రోగుల వైద్యశాలకు గానీ లేక చికిత్సాలయమునకు గానీ తరలించుటకు మెజిస్ట్రేట్‌కు అధికారమును కలుగచేసి ఉన్నది. మానసిక రోగుల శ్రేయస్సును మరియు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ చట్టము చేయబడినది.

# 3నుంచి సబ్సిడీ విత్తన కాయలు పంపిణీ

లక్కిరెడ్డిపల్లె, మే 30, ప్రభాతవార్త:

మండలంలోని 11 రైతు భరోసా కేంద్రాల నుంచి జూన్ 3వ తేదీ నుంచి సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేస్తామని మండల వ్యవసాయాధికారి కిశోర్ నాయక్ తెలిపారు. నేటి నుంచి అన్ని రైతు భరోసా కేంద్రాలలో సబ్సిడీ విత్తనాల కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన తెలిపారు. మండలానికి 1800 క్వింటాళ్ల నివేదికలు పంపించామని ప్రస్తుతం కే-6 రకం 210, నారాయణ 140 క్వింటాళ్ల అందుబాటులో ఉన్నాయని రైతులందరూ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న అనంతరం విత్తన కాయలు పంపిణీ చేస్తామన్నారు. అలాగే 2న ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న మూడు గ్రూపులకు పంపిణీ జరుగుతుందని 3వ తేదీ నుంచి ఇతర కాయలు పంపిణీ చేస్తామన్నారు. సబ్సిడీ విత్తన కాయలు పొందాలనుకునే రైతు ఆర్‌బీకేలో రిజిస్ట్రేషన్ తప్పక చేయించుకోవాలన్నారు.

# లయన్స్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

రాయచోటి, మే 30ప్రభాతవార్త:



రాయచోటి పట్టణం లయన్స్‌క్లబ్ ఆఫ్ రాయచోటి వ్యవస్థాపక అధ్యక్షులు హరినాథరెడ్డి సతీమణి సునీత జన్మదినం సందర్భంగా మంగళవారం గాంధీ బంజార్‌లో ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. దాదాపు 600 మందికి పంపిణీ చేయడం జరిగింది. తీవ్రమైన ఎండలు ఉన్న సమయంలో మజ్జిగ పంపిణీకి ప్రజలు భారీగా ఎగబడ్డారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్, లయన్స్ క్లబ్ సభ్యులు కిషోర్‌బాబురెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, కిషోర్, హరి పాపులర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీఎండీసీ మోడల్ ఆసుపత్రి మెడికల్ క్యాంప్‌నకు విశేష స్పందన




ఓబులవారిపల్లె, మే 30, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం మంగంపేట ఏపీఎండీసీ సంస్థ ఆధ్వర్యంలో ఉన్న ఆద్య మెడికల్ క్యాంప్‌నకు విశేష స్పందన లభించింది. మొదట ఉదయం నుంచి సాయంత్రం వరకు 113 మందిని ఓపీ ద్వారా ఉచిత వైద్య సేవలు అందించారు. అనుభవజ్ఞులైన వైద్యాధికారులతో కీళ్ల నొప్పులు, కిడ్నీ వ్యాధులు, మోకాళ్ల నొప్పులు, షుగర్ తదితర వైద్య పరీక్షలు ఉచితంగా చేసి మందులను కూడా అందజేశారు. అన్ని విధాలా ఆరోగ్య పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఎంఎం కుమార్, ఎం.సురేష్, ఎస్.అమూల్య, వినీత డాక్టర్లు ఎంబీబీఎస్ తిరుపతి నుంచి వచ్చి వైద్య సేవలు అందించారు. ఆద్య మెడికల్ ఎండీ జైచంద్రారెడ్డి, మేనేజర్ చిన్‌రెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, దిలీప్, ల్యాబ్‌టెక్నీషియన్ పెంచలయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనరంజక టీడీపీ మేనిఫెస్టో

గాలివీడు, మే 30ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన ఎన్నికల మేనేఫెస్టో జనరంజకంగా ఉందని మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు లక్షుమయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో టీడీపీ నాయకులుతో కలిసి ఆయన మాట్లాడుతూ టీడీపీ ఎన్నికల మేనిఫెస్టో ద్వారా మహిళాభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల సంక్షేమానికి మ్యానిఫెస్టో ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భద్రప్పనాయుడు, టీడీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, కాపు సంఘం నాయకులు బాబు, గోపాల్, మైనార్టీ నాయకుడు గూడు సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు రూ.1500 వారిఖాతాల్లో జమ చేస్తాం

### మహాశక్తి కార్యక్రమంతో మహిళలకు పెద్దపీట

### హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు

పీలేరు, మే 30 ప్రభాతవార్తః



రాజమహేంద్రవరం మహానాడు వేదికగా తెదేపా ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు మొదటి మేనిఫెస్టోలో మహిళకు పెద్దపీట వేసి కీలక ప్రకటన సందర్భంగా పీలేరు పట్టణంలో తెదేపా మహిళలు హర్షం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం సమీపంలో నిర్వహించిన మహానాడు వేదికగా తెదేపా అధినేత నారాచంద్రబాబునాయుడు ఎన్నికల శంఖారావం పూరించారన్నారు. 18ఏళ్ల నుంచి 59 ఏళ్ల వయస్సు ఉన్న మహిళలకు నెలకు రూ.1500 చొప్పున వారి ఖాతాలో జమ చేస్తాం, మహిళల కోసం మహాశక్తి కార్యక్రమం తెస్తామని వెల్లడించారని, ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్నారు. ఇంటిలోఎంతమంది మహిళలు ఉంటే అంతమందికి ఈపథకం వర్తిస్తుందని స్పష్టం చేశారన్నారు. ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో జిల్లా పరిధిలో ఉచితప్రయాణ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు మహిళా ఉపాధ్యక్షురాలు రమాదేవి, 4వ వార్డు మెంబర్లు స్వర్ణ, రేణుక, చందన, రెడ్డిరాణి, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తి రైతులకు ప్రత్యేక పశువిజ్ఞాన బడి

పీలేరు, మే 30 ప్రభాతవార్తః

పాల ఉత్పత్తి రైతుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం పశువిజ్ఞాబడి కార్యక్రమం ఏర్పాటుచేసిందని పాల ఉత్పతిరైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని పశువైద్యాధికారి ప్రదీప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పీలేరు మండలంలోని వేపులబైలు పంచాయతీ రెడ్డివారిపల్లెలో మంగళవారం ఆయన పశువిజ్ఞాన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆర్‌బీకే పరిధిలోని పశువులను పరీక్షించేందుకు ప్రతి 5రోజులకోసారి ప్రత్యేకంగా ఈకార్యక్రమాన్ని చేపడుతామని అప్పుడు ప్రతి పశువును పరీక్షించి వ్యాధులు గుర్తించి మందులు అందజేస్తామన్నారు.పశుపోషణ అవసరమైన 6700 కిలోల జొన్న 8600 కేజీల మొక్కజొన్న విత్తనాలు సిద్దంగా ఉన్నాయన్నారు. ఆసక్తి గత రైతులు వాటికోసంతమ సమీపంలోని పశువైద్యాధికారిణి సంప్రదించాలన్నారు. 5 కేజీలల జొన్న విత్తనాలు అన్ని సబ్సిడీలు పోను రూ.115లు మొక్కజొన్న విత్తనాల 5 కేజీల కిట్ రూ.85లు అని తెలిపారు. రెడ్డివారిపల్లెలోని 30 ఆవులకు వివిధ పరీక్షలు నిర్వహించారు.పేయ దూడల కోసం ప్రభుత్వం ప్రయోగాత్మకంగా అమలుచేస్తున్న పెయ్య దూడల ఉత్పత్తిపథకం గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బోదేషావలి, మండల వ్యవసాయ సలహామండలి సభ్యులు రత్నశేఖర్‌రెడ్డి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేసిన రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి, మే 30ప్రభాతవార్త:



రామాపురం మండలం బండపల్లి పంచాయతీ బైనేని హరిజనవాడకు చెందిన గుండ్లూరు రామాంజనేయులు అనారోగ్యంతో మరణించడంతో మంగళవారం రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబానికి మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా టిడిపి నాయకుడు మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రాయచోటి టిడిపి నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి 20,000 రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేశారు. రామాంజనేయులు కుటుంబాన్ని ఆదుకుంటామని తెలియజేశారు. రాంప్రసాద్‌రెడ్డి వెంట తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి



రామాపురం మండలం బండ పల్లె పంచాయతీ బైనేని హరిజన వాడకు చెందిన రామాంజనేయులు మృతి చెందిన విషయం తెలిసి రాయచోటి నియోజకవర్గం తెలు గుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి మంగళవారం పరామర్శించి భౌతిక కాయానికి నివాళుర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం రమేష్‌కుమార్‌రెడ్డి అందజేశారు. వీరి కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రమేష్‌కుమార్‌రెడ్డి వెంట టిడిపి నాయకులు రామబసిరెడ్డి, గౌనిపల్లి కృష్ణ, సురేంద్ర, శ్రీనివాసులు, వెంకటేష్, సురేష్‌రాముడు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేండ్లు పూర్తయిన జగన్ సుపరిపాలన

### ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం

### - వైసీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యా రెడ్డి

బద్వేలు అర్బన్, మే 30 ప్రభాతవార్త :



నవ్యాంధ్ర ప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరంజక పాలనకు ఈ నెల 29 నాటికి 4 సంవత్సరాలు పూర్తయిందని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న సుపరిపాలన నేటికి 5వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని వైఎస్సార్ సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వార్త విలేకరితో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకొని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మేనిఫెస్టోలో విడుదల చేసిన నవరత్నాలు 4 సంవత్సరాలలోనే 90 శాతం పైగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. పేద ప్రజలు, బలహీన వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేసి అన్ని వర్గాల ప్రజలు చెయ్యి చెయ్యి కలిపి ముందుకు సాగడానికి వైఎస్సార్ సీపీ సర్కార్ 2019 మే 30 నుండి నిజాయితీగా చేసిన ప్రయత్నాలకు ప్రజలే ప్రత్యక్ష సాక్షులన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004-2009 మధ్య జన నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి పాలనలో మాత్రమే రాష్ట్ర సర్కార్ ఇలాంటి ప్రజా సంక్షేమానికి అవసరమైన పథకాలు రూపొందించి అమలు చేశారన్నారు. 2014-2019 మధ్య కాలంలో టీడీపి పార్టీ నాయకత్వాన సాగిన ఐదేళ్ల పాలనలో కుదేలైన ఏపీ ప్రజానీకాన్ని ఆదుకోవడానికి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి ప్రమాణం చేసిన మరు క్షణం నుండే ప్రజా సేవకు అంకితమయ్యారన్నారు. ప్రమాణ స్వీకార వేదికపై వృద్ధాప్య పింఛన్ పెంచుతూ ఫైల్ పై మొదటి సంతకం చేశారని, ఇలా మొదలైన పరిపాలనలో ఇప్పటికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్కార్ ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిందన్నారు. పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా గతంలో ఎన్నడూ ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజల పక్షాన నిలిచి ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరేలా సచివాలయ వ్యవస్థను ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చి ప్రజల ముంగిటికే సంక్షేమ పథకాలు చేరవేశారన్నారు. అయితే జగన్‌మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ప్రజలందరూ ఆకర్షితులవుతుంటే ఇవన్నీ చూస్తూ ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు లేనిపోని విమర్శలు చేయడం తగదన్నారు. ముఖ్యంగా బద్వేలు నియోజకవర్గంలో సుమారు రూ.500 కోట్లు పైగా నిధులతో నియోజకవర్గంలో సాగు, త్రాగునీరు సమస్యలు లేకుండా చేయడంతో పాటు ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అలాగే నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కొరకు సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, రాబోవు ఎన్నికల్లో మరోమారు జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రజలందరూ ఆదరించాలన్నారు.

# క్రికెట్ స్టేడియం పనులను ముమ్మరం చేయండి

### - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి, మే 30ప్రభాతవార్త:



క్రికెట్ స్టేడియం పనులను ముమ్మరం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని శివారు ప్రాంతమైన నక్కావాండ్లపల్లి సమీపంలో చురుగ్గా జరుగుతున్న క్రికెట్ స్టేడియం భూమి చదును పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. క్రికెట్ పిచ్ ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారు, మట్టి చదును పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు. వాటి వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకొని త్వరగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. క్రికెట్ మైదానం పనులను ప్రాపర్‌గా చేయాలని సూచించారు. బోర్‌వెల్ వేసి వారంలోగా వాటర్ సప్లైఇవ్వాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. అలాగే క్రికెట్ స్టేడియంకు పవర్ సప్లై త్వరగా ఇవ్వాలని ఎపిఎస్పీ డిసిఎల్ ఎస్ఈ ని ఆదేశించారు. అప్రోచ్‌రోడ్డు, బి.టి. రోడ్డు పనులను కూడా పూర్తి చేయాలన్నారు. వంక అనుకొని కాంక్రీట్ రివిట్‌మెంట్ పనులను కూడా చేయాలన్నారు. మైదానం చుట్టూ నీడని ఇచ్చే పెద్ద పెద్ద మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, ఎపిఎస్పీ డిసిఎల్ ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ సి. ప్రసన్న కుమార్, ఆర్‌అండ్‌బి, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి నాలుగేళ్లు : పంజం, ధ్వజారెడ్డిలు



రైల్వేకోడూరు రూరల్, మే 30 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమాన్ని చేపట్టి విజయవంతంగా 4 సంవత్సరాలు విజయవంతమైందని పంజం సుకుమార్‌రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డిలు అన్నారు. మంగళవారం వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంలో నియోజకవర్గానికి చెందిన ముఖ్య నేతలతోను, కార్యకర్తలతో 4 సంవత్సరాల వసంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుకుమార్‌రెడ్డి, ధ్వజారెడ్డిలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమానికి తనకంటూ ఒక ప్రత్యేకతను చేతబూని ఆర్థిక ఇబ్బందులు, కరోనా సమస్యలు ఎన్ని ఉన్నా పూర్తిస్థాయిలో వాటిని అధిగమించి సర్వేజన శుఖినోబవంతు అంటూ ఆయన శైలిలో ప్రజా సంక్షేమానికి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తున్నారని అన్నారు. వృద్ధాప్య యంలో నీచమైన రాజకీయాలు చేయడంలో చంద్రబాబుకు సాటి రారని వారు అన్నారు. తన కుమారుడు పప్పు పాదయాత్రలో జనాలు లేక వెలవెలబోతున్నారని, తెలుగు రాష్ట్రంలో నారా లోకేష్ పాదయాత్రకు పూర్తిస్థాయిలో ప్రజలు దూరమవుతున్నారని అన్నారు. అనంతరం సాయంత్రం 5 గంటల సమయంలో పంజం సుకుమార్‌రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సిడి నాగేంద్ర, గునిశెట్టి రమేష్, సుధాకర్‌రాజుతో పాటు దాదాపు వందలాది మందితో మోటారుబైకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేష్, నాగేంద్ర, మార్కెట్‌కమిటి ఛైర్మన్ సుబ్బరామరాజు, కొప్పల శంకరయ్య, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, శ్రీరామ్‌వినోద్, గోపి, దార్ల చంద్రశేఖర్, వైఎస్ కరిముల్లా, మహేశ్వర్‌రెడ్డి, శెట్టిగుంట షఫి, కోడూరు మస్తాన్, బిసి నాయకులు బత్తల సుబ్రమణ్యం, బుల్లెట్ శివ, కొర్లకుంట శంకర్, సుదర్శన్‌రాజు, శివశంకర్‌రాజు, చరణ్ తదితరులు పాల్గొన్నారు. ఒక్కసారిగా వైసిపి నేతలు చేపట్టిన బైకు ర్యాలీతో వైసిపి యువతలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, తోట శివసాయిలు జోష్ నింపారు.

# గాలివానకు నష్టపోయిన బాధ్యులను పరామర్శించిన పర్యాటక డైరెక్టర్ అజంతా రాణి

సుండుపల్లి, మే 30ప్రభాతవార్త:



సుండుపల్లి మండలం సమీపంలో ఉన్న గుళ్లు వాళ్లపల్లి, చీకటిపల్లిలో గాలి వాన భీభత్సవానికి రేకులు కొట్టుకుపోవడంతో నిరాశ్రయులుగా మారిన 10 కుటుంబాలకు పర్యాటక శాఖ డైరెక్టర్ అజంతరాణి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరాశ్రయులుగా మారిన బాధ్యత కుటుంబాలకు ఆర్థిక సహాయ నిమిత్తం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్వో మహబూబ్ బాషా, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి విశేష పూజలు

బద్వేలు అర్బన్, మే 30 ప్రభాతవార్త :



పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ అర్చకులు వీరేశాచార్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజామునే ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకం, ఆకు పూజ, సింధూరం అర్చన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా ఎలిచర్ల నాగేంద్రనాథ్‌రెడ్డి, సతీమణి ఉమా మహేశ్వరి, రామనబోయిన శ్రీనివాసులు యాదవ్, సతీమణి గంగమ్మ, గొడిసిపాటి అంకయ్య, సతీమణి రుక్మిణి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ మాడపూరు రమణతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన జగన్ పాలనకు నాలుగేళ్లు

### ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకం జగన్‌కే సాధ్యం

### వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ

చిట్వేలి, మే 30 ప్రభాతవార్త



జనం మెచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేపట్టి నేటికి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ మంగళవారం తన అభిప్రాయాన్ని పత్రికా ప్రకటనలో వెలిబుచ్చారు. రాష్ట్రంలో బడుగు, బలహీన, కర్షక, కార్మిక, వృద్ధులు, మహిళలు, బాల బాలికలు ఇలా అన్నివర్గాల వారికి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98 శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. తండ్రికతగ్గ తనయుడిగా మాట తప్పని యువ నాయకుడిగా తాను చేపట్టిన సంక్షేమ ఫలాలను పలు రాష్ట్రాలు అనుసరించడం అతని నాయకత్వానికి నిదర్శనమని అన్నారు. ప్రజా సంక్షేమం దిశగా తాను తీసుకునే సాహసోపేత నిర్ణయాలు ప్రతిపక్షాలకు దడ పుట్టిస్తున్నాయన్నారు. పారిశ్రామికంగా పెట్టుబడులను ఆకట్టుకున్న తీరు, ఉద్యోగ కల్పనకు, అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, పారిశ్రామికంగాను ప్రగతిపథంలో దూసుకుపోతున్న రాష్ట్ర పరుగు అభినందనీయమని అన్నారు. ఇంతటి ఘనతను సంతరించుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 2024 ఎన్నికల్లో విజయదుందుబి మోగించడం ఖాయమని, ప్రజా తీర్పును ఎవరూ ఆపలేని మలిశెట్టి తన ఆశాభావం వ్యక్తం చేశారు.

# నాలుగేళ్లలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం

### జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి



రాజంపేట అర్బన్, మే 30 ప్రభాతవార్త

గత నాలుగేళ్లలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేసి ప్రజాభిమానం చూరగొన్నామని జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆకేపాడులో జగన్ సర్కార్ నాలుగేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా కేక్‌ను ఆకేపాటి కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలకు కూడా జగన్‌పాలన ఆదర్శంగా ఉందన్నారు. ఈ కార ్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, ఎజిపి వి.గురుప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మర్రి రవి, జివి సుబ్బారడ్డి, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, మందరం గంగిరెడ్డి, అరిగెట సౌమిత్రి, కౌన్సిలర్ సనిశెట్టి నవీన్‌కుమార్, మిరియాల సురేఖ, డీలర్ సుబ్బరామిరెడ్డి, దాసరి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎర్రదొడ్డి (నూరు ఎకరాల) సుబ్బారెడ్డి
ప్రథమ వర్ధంతి



ప్రేమానురాగాలకు ప్రతిరూపంగా, మంచితనానికి మారుపేరుగా నిలిచి, తన అరుదైన వ్యక్తిత్వంతో మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసిన
శ్రీ ఎర్రదొడ్డి సుబ్బారెడ్డి గారు
మా నుండి దూరమై సంవత్సరం గడిచినా వారి జ్ఞాపకాలు మా హృదయాలలో చిరస్మరణీయం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ..
శోకతప్త హృదయాలతో...
కుమారులు :
కీర్తిశేషులు రెడ్డప్ప రెడ్డి
ఎర్రదొడ్డి రామాంజులు రెడ్డి
ఎర్రదొడ్డి గోపాల్ రెడ్డి
ఎర్రదొడ్డి రంగారెడ్డి
మరియు కుటుంబ సభ్యులు

కర్మక్రియలు



కీ.శే. కామ్రేడ్ షోడవరం శంకరయ్య
మాజీ సర్పంచ్
జననం : 08-06-1953
మరణం : 09-05-2023

ప్రేమానురాగాలకు ప్రతిరూపంగా, మంచితనానికి మారుపేరుగా నిలిచి, తన అరుదైన వ్యక్తిత్వంతో మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసిన మా తండ్రి గారైన కామ్రేడ్ షోడవరం శంకరయ్య గారి ఆకస్మికంగా మృతి చెంది నేటికి 23వ రోజు అనగా 31-5-2023 తేది బుధవారం ఉ॥ 10-00 గం॥లకు ఓబులవారిపల్లె మం॥ కొత్త మంగంపేటలోని మా స్వగృహము నందు పెద్దకర్మక్రియలు నిర్వహించబడును. కావున తెలియజేయడమైనది.
ఇట్లు కుమారులు :
షోడవరం విజయశంకర్,
షోడవరం కిరణ్‌కుమార్,
షోడవరం నాగేంద్రబాబు మరియు
కుటుంబ సభ్యులు, కొత్త మంగంపేట.